## పట్టాలు తప్పిన "పద్మావతి" !

### -రైళ్ళు కదిలేవేళలు మార్పు

తిరుపతి, జులై 19ప్రభాతవార్త :



సికింద్రాబాద్ నుండి ప్రతిరోజూ తిరుపతికి నడిచే పద్మావతిఎక్స్‌ప్రెస్ రైలు పట్టాలు తప్పింది. బుధవారం ఉదయం వేళ తిరుపతి రైల్వేస్టేషన్ లో షంటింగ్ చేసే సమయంలో ప్రమాదవశాత్తు ఓ బోగీ పట్టాలు తప్పింది. పలు రైళ్ళు కదిలే సమయంలో రీషెడ్యూల్ అయ్యింది. ఇటీవల దేశవ్యాప్తంగా అనేక రైళ్ళు ప్రమాదాలకు గురవడం, బోగీల్లో అగ్నిమంటలు వ్యాపించడం వంటి ఘటనలు ఆందోళన కలిగించిన విషయం విదితే.

తిరుపతి - చిత్తూరు



తెలుగు జాతీయ దినపత్రిక
వార్త



## ఆగస్టు 5కి శ్రీనివాససేతు పూర్తికావాలి

### -టిటిడి ఇఒ ధర్మారెడ్డి

తిరుమల, జులై 19ప్రభాతవార్తప్రతినిధి:



తిరుపతిలో యాత్రికుల సౌకర్యార్థం నిర్మితమవుతున్న శ్రీనివాససేతు చివరిదశ పనులు ప్రక్రియ వేగవంతం చేయాలని ,ఆగస్టు 5వతేదీకి అందుబాటులోకి తీసుకురావాలని టిటిడి ఇఒ ఏవి ధర్మారెడ్డి అధికారులను ఆదేశించారు. బుధవారం టిటిడి పరిపాలన భవనం లోని ఇఒ ఛాంబర్‌లో టిటిడి జెఇఒ సదాభార్గవి, నగరపాలకసంస్థ కమిషనర్ హరిత, నగరపాలకసంస్థ ఉపమయర్ భూమన అభినయ్‌రెడ్డి, టిటిడి సిఇ నాగేశ్వరరావు, నగరపాలకసంస్థ ఎస్ఇ మోహన్, ఇఇ చంద్రశేఖర్, ఆప్కాన్స్ ప్రతినిధి రంగస్వామితో కలసి శ్రీనివాససేతు పనులపై సమీక్షించారు.

## జగనన్న పాలన

# ప్రపంచానికి ఆదర్శం

### వ్యవసాయశాఖ మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి

### గూడూరులో రైతు బజారు ప్రారంభించిన మంత్రి



మాట్లాడుతున్న మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి

గూడూరు, జూలై 19 ప్రభాతవార్త

ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పాలన దేశానికే కాకుండా ప్రపంచానికి ఆదర్శంగా నిలుస్తోందని రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి అన్నారు. రైతు సంక్షేమమే ధ్యేయంగా దేశంలో ఎక్కడా లేని విధంగా రైతు భరోసా కేంద్రాలను సీఎం ఏర్పాటు చేశారని తెలిపారు. గూడూరు పట్టణంలో నూతనంగా నిర్మించిన రైతు బజార్‌ను మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి, ఎమ్మెల్యే వరప్రసాద్ ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డికి చిల్లకూరు జాతీయ రహదారి వద్ద ఎమ్మెల్యే వరప్రసాద్, ఎంఎల్‌సిలు బల్లి కల్యాణ్, మేరిగ మురళి తదితరులు ఘనస్వాగతం పలికారు. అనంతరం మంత్రి రైతు బజార్‌ను ప్రారంభించి దుకాణాలను పరిశీలించారు. ఈ సమావేశంలో మంత్రి గోవర్ధన్‌రెడ్డి మాట్లాడుతూ గూడూరు పట్టణంలో అన్ని వసతులతో నూతన రైతు బజార్‌ను నిర్మించి ప్రజలకు అంకితం చేయడం ఆనందంగా ఉందన్నారు. రైతు బజారు వల్ల రైతుకు గిట్టుబాటు ధర, కొనుగోలుదారులకు తక్కువ ధరకు తాజా కూరగాయలు అందుతాయని తెలిపారు. మరికొన్ని వసతుల కోసం 50 లక్షల రూపాయలు నిధులు మంజూరు చేస్తున్నట్లు తెలిపారు. ఎమ్మెల్యే వరప్రసాద్ మాట్లాడుతూ ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీలన్నీ నెరవేరుస్తూ వస్తున్నామని, ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి రైతు భరోసా కేంద్రానికి ఒక కోటి 15 లక్షలు, హాస్పిటల్ నూతన భవనానికి రూ.22 కోట్లు, అర్బన్ హెల్త్ సెంటర్, కూరగాయల మార్కెట్‌కు నిధులు మంజూరు చేశారని తెలిపారు. ఎంఎల్‌సి మేరిగ మురళీ మాట్లాడుతూ ప్రజల సమస్యలు పరిష్కారానికి ముఖ్యమంత్రి వేగంగా నిర్ణయాలు తీసుకుంటారని తెలిపారు. ఎంఎల్‌సి బల్లి కల్యాణ్ మాట్లాడుతూ తిరుపతి జిల్లాలో ఎక్కడా లేని విధంగా గూడూరులో రైతు బజార్ ఏర్పాటు చేయడం సంతోషంగా ఉందన్నారు.

**సబ్సిడీకి టమోటా అమ్మకాలు : మంత్రి**

గూడూరు పట్టణంలోని రైతు బజార్‌లో మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి సబ్సిడీకి టమోటా అమ్మకాలను ప్రారంభించారు. బహిరంగ మార్కెట్‌లో టమోటా ధరలు విపరీతంగా పెరిగిపోవడంతో గత 15 రోజుల్లో ప్రభుత్వం నాలుగు కోట్ల రూపాయలు ఖర్చుతో ప్రజలకు టమోటా కిలో రూ.50కే అందించినట్లు మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో జడ్పీ ఛైర్‌పర్సన్ ఆనం అరుణమ్మ, గూడూరు ఎమ్మెల్యే వెలగపల్లి వరప్రసాద్, ఎంఎల్‌సిలు మేరిగ మురళి, బల్లి కల్యాణ్, స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ ఛైర్‌పర్సన్ దేవసేనమ్మ, ఎఎంసి ఛైర్మన్ యమునమ్మ, వైస్ ఛైర్మన్ గోవర్ధన్, యామిని, మాజీ మున్సిపల్ ఛైర్‌పర్సన్‌లు కోడూరు కల్పలత, యారం మంజుల, నాయకులు ఎల్లసిరి గోపాల్‌రెడ్డి, బత్తిని విజయకుమార్, బొమ్మిడి శ్రీనివాసులు, మీరారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# హామీల అమలు ఘనత సీఎం జగన్‌దే

### రాష్ట్ర అటవీ,గనుల శాఖ మంత్రి డా॥ పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి

### పాలారును అడ్డుకున్న ఘనత చంద్రబాబుదే..

శాంతిపురం, జూలై 19 ప్రభాతవార్త

రాష్ట్రంలో ప్రజలకు ఇచ్చిన హామీలు అమలు చేసిన ఘనత సిఎం జగన్‌దేనని రాష్ట్ర అటవీ,గనుల శాఖ మంత్రి డా॥ పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి పేర్కొన్నారు. బుధవారం శాంతిపురం మండలంలో మంత్రి పల్లెబాట కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా మఠం గ్రామంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. హంద్రీ-నీవా కాలువ పనులను చంద్రబాబు ఎందుకు పూర్తి చేయలేదని ప్రశ్నించారు. కుప్పంలో రైతులు, ప్రజల కోసం నిర్మించతలబెట్టిన పాలారు ప్రాజెక్టుపై స్టే తెచ్చి అడ్డుకున్న ఘనత చంద్రబాబుకే దక్కుతుందన్నారు. 17 ఏళ్ల ముఖ్యమంత్రిగా ఉన్న చంద్రబాబు కుప్పాన్ని ఎందుకు అభివృద్ధి చేయలేదని ప్రశ్నించారు. తమ నియోజకవర్గాల్లో సాయంత్రం దాకా సమావేశాలు నిర్వహిస్తే ఐదారు అర్జీలు వస్తాయని కుప్పంలో కుప్పలు కుప్పలుగా వస్తున్నాయన్నారు. చంద్రబాబు అభివృద్ధి చేసి ఉంటే ఇలా అర్జీలు వచ్చేవి కాదన్నారు. కుప్పంలో ప్రజలు భయపడే రోజులు



పల్లెబాటలో భాగంగా ఎద్దులబండి ఎక్కిన మంత్రి పెద్దిరెడ్డి, జడ్పీ చైర్మన్

పోయాయని ప్రజలు సంక్షేమం, అభివృద్ధి చూసి ఓట్లు వేయాలన్నారు. ఎమ్మెల్యేగా భరత్, ఎంపిగా రెడ్డెప్పను గెలిపించాలని భరత్ ఎల్లవేళలా ప్రజలకు అందుబాటులో ఉంటారన్నారు. భరత్ గెలిస్తే మంత్రి పదవి సైతం ఇస్తామని సిఎం ప్రకటించారన్నారు. ఎమ్మెల్సీ భరత్ మాట్లాడుతూ పల్లెబాట ద్వారా మంత్రి ప్రతి గ్రామంలో తిరుగుతున్నారని అదే చంద్రబాబు ఎన్నిసార్లు గ్రామాల్లో తిరిగారని ప్రశ్నించారు. కుప్పం ఎమ్మెల్యేగా తనకు అవకాశం కల్పించాలని తాను ప్రజలకు సేవ చేయని రోజు తానే వెళ్లిపోతానన్నారు. అంతకుముందు గంగతిమ్మనపల్లి గ్రామస్తులు రోడ్డు వసతి కోసం మంత్రికి వినతిపత్రం అందించారు. మఠం గ్రామంలో ఆలయ అభివృద్ధికి నిధులను సర్పంచ్, ఎంపిటిసి కోరగా జడ్పీనిధులు కేటాయిస్తామని మంత్రి పేర్కొన్నారు. కార్యక్రమంలో ఎంపి రెడ్డెప్ప, జడ్పీచైర్మన్ శ్రీనివాసులు, ఎమ్మెల్సీలు భరత్, సిపాయి సుబ్రమణ్యం, టిటిడి బోర్డు సభ్యుడు పోకల అశోక్‌కుమార్, కుప్పం మున్సిపల్ ఛైర్మన్ డా॥ సుధీర్, రెస్కో ఛైర్మన్ సెంథిల్‌కుమార్, ఎఎంసి ఛైర్మన్ విద్యాసాగర్, జడ్పీటిసి శ్రీనివాసులు, ఎంపిపి వసుంధర కోదండరెడ్డి, చక్రపాణిరెడ్డి, పెద్దన్న, ప్రతాప్‌రెడ్డి, మురళి, భాస్కర్‌రెడ్డి, సుబ్బరాజు, గౌస్, చిన్నప్ప, పట్టాభి తదితరులు పాల్గొన్నారు.

## మంత్రి పెద్దిరెడ్డి..

# కుప్పానికి మీరే అద్దె నాయకులు

### ఎమ్మెల్సీ, కుప్పం టిడిపి సమన్వయకర్త కమిటీ ఛైర్మన్ డా॥ కంచర్ల శ్రీకాంత్

### కుప్పానికి బాబు ఏంచేశారో సజీవ సాక్ష్యాలు కన్పించవా..?

కుప్పం, జూలై 19 ప్రభాతవార్త

తనకు కుప్పం నియోజకవర్గంలో 4వేలమంది పట్టభద్రులు ఓటు వేశారని తూర్పురాయలసీమ ప్రాంతంనుంచి 37వేల ఓట్లతో గెలిచానని తాను కుప్పానికి అద్దెనాయకుడు కాదని రాష్ట్ర మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డే అద్దె నాయకుడని ఎమ్మెల్సీ, కుప్పం తెదేపా సమన్వయ కమిటీ ఛైర్మన్ డా॥ కంచర్ల శ్రీకాంత్ పేర్కొన్నారు. బుధవారం స్థానిక పార్టీ కార్యాలయంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. కుప్పంలో ప్రజలు తనకు ఓట్లేసి గెలిపించారని మంత్రి పెద్దిరెడ్డికి ఓట్లేయలేదన్నారు. తాను లోకల్ ప్రోటోకాల్ నియోజకవర్గంగా కుప్పంను ఎన్నుకుంటే వైకాపా ప్రభుత్వమే జిఒ ఇచ్చిందన్నారు. మంత్రి రాజ్యాంగ హక్కులపై అవగాహన లేకుండా మాట్లాడడం హాస్యాస్పదమన్నారు. కుప్పంలో తెదేపా అధినేత చంద్రబాబునాయుడు ఓడతారని మంత్రి గుండెలపై చేయివేసుకుని చెబుతారా అని ప్రశ్నించారు. కుప్పంలో చంద్రబాబు ఓడితే తాము కుప్పం వదిలేస్తామని, అదే వైకాపా ఓడితే మంత్రి రాజకీయాలకు స్వస్తి చెబుతారా అని ప్రశ్నించారు. కుప్పానికి చంద్రబాబు అభివృద్ధి పరిచయం చేస్తే వైకాపా రౌడీయిజం పరిచయం చేసిందని విమర్శించారు.



కుప్పంలో విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్సీ డా॥ కంచర్ల శ్రీకాంత్

**భరత్‌కు నాయకత్వలక్షణాలు లేవా.. ఇప్పుడే మంత్రిని ఎందుకు చెయ్యరు :**

కుప్పంలో ఎమ్మెల్సీ భరత్‌ను గెలిపిస్తే మంత్రిని చేస్తామని చెబుతున్న మంత్రి పెద్దిరెడ్డి ఇప్పుడే ఎందుకు మంత్రిని చేయడం లేదని ప్రశ్నించారు. భరత్‌కు నాయకత్వ లక్షణాలు లేవా లేక చేతగానితనమా అని ప్రశ్నించారు. కుప్పంలో ఎమ్మెల్సీ భరత్ గెలవడనే విషయం వైకాపా నేతలే మాట్లాడుతున్నారని పేర్కొన్నారు. మంత్రి పెద్దిరెడ్డి పుంగనూరులో కంటే కుప్పంలో అధికంగా తిరుగుతున్నారని మిగతా నియోజకవర్గాలను పట్టించుకోరా అని ప్రశ్నించారు. మంత్రి అనవసరంగా మాట్లాడి గౌరవం తగ్గించుకోవద్దన్నారు. కుప్పానికి చంద్రబాబునాయుడు ఏం చేశారో సజీవ సాక్ష్యాలు కళ్లకు కనబడుతున్నాయన్నారు. వార్డుల్లో పనులు చేస్తే బిల్లులే రావని కాంట్రాక్టర్లే చెబుతున్నారన్నారు. చిత్తూరు ఎంపి రెడ్డెప్ప నారా లోకేష్ పట్ల చేసిన వ్యాఖ్యలు తగవని ఎంపి తన గౌరవం కాపాడుకోవాఈలన్నారు. తమకు కూడా మాటలు వస్తాయని అయితే తమకు క్రమశిక్షణ అనేది చంద్రబాబు నేర్పారన్నారు. కుప్పంలో వైకాపా నేతలు దుర్మార్గాలకు పాల్పడుతున్నారని, గ్రానైట్ వ్యాపారులనుంచి డబ్బులు వసూలు చేస్తున్నారని పేర్కొన్నారు. సమావేశంలో తెదేపా ఇన్‌చార్జ్ పిఎస్ మునిరత్నం, నేతలు డా॥ బిఆర్ సురేష్‌బాబు, సత్యేంద్రశేఖర్, శాంతారాం, డా॥ వెంకటేష్, త్రిలోక్, మంజునాథ్, చంద్రశేఖర్ పాల్గొన్నారు.

# ఓటర్ల జాబితాలో భారీ అవకతవకలు

### 50 వేలకు పైగా బోగస్ ఓట్లు నమోదు.... అఖిలపక్ష సమావేశంలో పులివర్తి సుధారెడ్డి

తిరుచానూరు, తిరుపతి కలెక్టరేట్, జులై 19, ప్రభాతవార్త



కలెక్టర్ కార్యాలయంలో బుధవారం కలెక్టర్ వెంకటరమణారెడ్డి ఆధ్వర్యంలో అఖిలపక్ష సమావేశం జరిగింది. ఈ సమావేశానికి ప్రధాన ప్రతిక్షణం తెలుగుదేశం పార్టీతో పాటు బిజెపి, జనసేన, సిపిఐ, సిపిఎం ఇతర పార్టీల నేతలు హాజరవగా అధికార వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నేతలు గైహాజరయ్యారు. ఓటరు జాబితా పై కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. అనంతరం తెలుగు దేశం పార్టీ చిత్తూరు పార్లమెంటరీ అద్యక్షుడు, చంద్రగిరి నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి పులివర్తి నాని సతీమణి పులివర్తి సుధారెడ్డి మీడియాతో మాట్లాడుతూ కలెక్టర్ కార్యాలయంలో ఎన్నికల అధికారులు నిబంధనలు మేరకు అఖిలపక్ష సమావేశం జరిగింది. 2019లో 325 పోలింగ్ బూతులు ఉన్నాయి. ఎవ్వరి ప్రమేయం లేకుండా 2022 - 23గాను 63 బూతులు చేర్చి 288కు పెంచేశారు. ఏవిధంగా, ఎందుకు బూతులు పెంచారన్న అంశానికి స్థానిక ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి సమాధానం చెప్పాలి. అలాగే 43 పోలింగ్ బూతులను మార్చేశారు. ఎన్నికల కమిషన్ నిబంధనల మేరకు వాళ్ల ఇష్టం వచ్చినట్లు మార్చడానికి వీల్లేదు. ఒక వేళ అవకాశం ఉంటే 200 నుంచి 400 మీటర్ల లోపల ఉండాలి అలా కాకుండా ఈ 43 పోలింగ్ బూతులను 3,4 నుంచి 10 కిలోమీటర్లకు మార్చేశారు. 388 బూతులు పెంచడం తప్పయితే 167 బూతులలో గందరగోళం సృష్టించారు. ఒక కుటుంబంలో 4 ఓట్లు ఉంటే 4 పోలింగ్ బూతులు, 10 ఓట్లు ఉంటే 10 బూతులకు మార్చేశారు. చనిపోయిన, ఊరు వదలి వెళ్లిన ఓటర్లు తొలగింపు 4 ఏళ్లుగా జరగలేదు. ఇవన్నీ బోగస్ ఓట్లుగా నమోదయ్యాయి. పై అంశాల అన్నింటిపై 15 రోజులు ముందే ఈసీ, కలెక్టర్, ఆర్డీవోలకు పులివర్తి నాని ఫిర్యాదు చేశారు. ఓటర్ల జాబితాను జాగ్రత్తగా పరిశీలించాలని ఈసీ నుంచి కలెక్టర్‌కు ఆదేశాలు వచ్చాయి. ఈ గందరగోళం అంతా పెద్ద స్థాయిలో జరిగింది. ప్రస్తుతం ఇక్కడ ఉన్న అధికారులందరూ న్యాయం చేస్తామంటున్నారు. న్యాయం జరగని పక్షంలో పెద్ద ఎత్తున న్యాయపోరాటం చేయడానికి సిద్ధంగా ఉన్నాం. వారంలో రికార్డులు పరిశీలించి కలెక్టర్ న్యాయం చేస్తామన్నారు.

## యూకె పెట్టుబడులు పెట్టేందుకు

# తిరుపతిని పరిశీలించాలి

### బ్రిటిష్ డిప్యూటీ హై కమిషనర్‌ను కోరిన కమిషనర్, డిప్యూటీ మేయర్



బ్రిటిష్ డిప్యూటీ హై కమిషనర్ గారెత్ విన్ ఓవెన్‌ను శాలువ కప్పి సన్మానిస్తున్న కమిషనర్ హరిత

తిరుపతి కార్పొరేషన్, జులై 19, ప్రభాతవార్త

తిరుపతిలో ప్రాజెక్టులు నిర్మించేందుకు అన్ని రకాల సదుపాయాలు ఉన్నాయని, యూకె పెట్టుబడులు పెట్టేందుకు తిరుపతిని పరిశీలించాలని తిరుపతి నగర పాలక సంస్థ కమిషనర్ హరిత, డిప్యూటీ మేయర్ భూమన అభినయ్ రెడ్డి కోరారు. యుకె ఆంధ్రప్రదేశ్, తెలంగాణ బ్రిటిష్ డిప్యూటీ హై కమిషనర్ గారెత్ విన్ ఓవెన్, పొలిటికల్ ఎకనమి అడ్వైజరి నళిని రఘురామన్, డిప్యూటీ హెడ్ ఆఫ్ మిషన్ వరుణ్ మాలితో తిరుపతి, నగరపాలక సంస్థ కార్యాలయంలో కమిషనర్ హరిత, డిప్యూటీ మేయర్ భూమన అభినయ్ రెడ్డిలు బుధవారం సాయంత్రం ప్రత్యేక సమావేశం నిర్వహించారు. మొదట కమిషనర్ హరిత, డిప్యూటీ మేయర్ భూమన అభినయ్ రెడ్డిలు మాట్లాడుతూ తిరుపతి నగరంలో అభివృద్ధి నిర్మాణాల కోసం యూకే ప్రాజెక్టలను ఆహ్వానిస్తున్నట్లు, ప్రాజెక్టుకు కావాల్సిన మౌలిక సదుపాయాలను తిరుపతి నగర పాలక సంస్థ కల్పించనుందన్నారు. పవర్ పాయింట్ ప్రెజెంటేషన్ ద్వారా డెలిగేట్స్‌కు నగరాభివృద్ధిని డిప్యూటీ మేయర్ భూమన అభినయ్ రెడ్డి వివరించారు. తిరుపతిలో ప్రాజెక్టులు పెట్టెందుకు రహదారులు, రైల్వే, ఏయిర్ పోర్ట్ అతి దగ్గరగా అందుబాటులో ఉన్న విషయాన్ని వారికి వివరించి, ప్రాజెక్టులను నెలకొల్పేందుకు పరిశీలించాలన్నారు. టెంపుల్ సిటీలో అభివృద్ధి చేసేందుకు యూకే కూడా ఆసక్తికరంగా ఉన్నట్లు యూకె ఆంధ్రప్రదేశ్, తెలంగాణ బ్రిటిష్ డిప్యూటీ హై కమిషనర్ గారెత్ విన్ ఓవెన్ తెలిపారు. ఈ సమావేశంలో కార్పొరేటర్లు రామస్వామి వెంకటేశ్వర్లు, నరసింహాచారి, లడ్డు భాస్కర్ రెడ్డి, నరేంద్రనాథ్, ఇమామ్ సాహెబ్, జేసిఎస్ అధ్యక్షులు బాలిశెట్టి కిషోర్, అదనపు కమిషనర్ సునీత, సూపరింటెండెంట్ ఇంజనీర్ మోహన్, ఎంఈలు చంద్రశేఖర్, వెంకట్రామిరెడ్డి, హెల్త్ ఆఫీసర్ డాక్టర్ హరికృష్ణ, రెవెన్యూ అధికారులు సేతుమాధవ్, కెఎల్ వర్మ, ప్లానింగన అధికారులు శ్రీనివాసులు రెడ్డి, బాలసుబ్రమణ్యం, మేనేజర్ చిట్టిబాబు తదితరులు పాల్గొన్నారు.

# తిరుచానూరులో పేట్రేగిపోతున్న పార్కింగ్ సిబ్బంది

### అమ్మవారి సాక్షిగా భక్తులపై దౌర్జన్యం

తిరుచానూరు, జులై 19, ప్రభాతవార్త

ఎక్కడైనా పార్కింగ్ ప్రదేశాలలో వాహనాలు పెట్టుకుంటే పార్కింగ్ పీజు చెల్లించడం సర్వ సాధారణం. అది కూడా వేలం పాటలో నిర్దేశించిన రుసుం వసూలు చేయాల్సివుంటుంది. అయితే తిరుచానూరులో ఎక్కడ వాహనం పెట్టిన హోటల్లో భోజనానికి వెళ్ళినా, దారిలో వెళ్తున్నా కప్పం కట్టాల్సిందే. ఇది వేలం పాట ద్వారా పార్కింగ్ దక్కించుకున్న కాంట్రాక్టర్ విధిస్తున్న అదనపు అపరాధం. ఎంత చెబితే అంతా కట్టాల్సిందే. ఇదేమిటని ప్రశ్నిస్తే పిడి గుద్దులకు బలి కావాల్సిందే. పంచాయితీ నిబంధనలను గాలికి వదిలేసి ఇష్టారాజ్యంగా 70 నుంచి 120 రూపాయిలు వసూలు చేస్తూ రోజు రోజుకు పేట్రేగి పోతున్నారు. దీంతో భక్తులతో పాటు స్థానికులు ఆందోళన చెందుతున్నారు. తాజాగా బుధవారం ఒక భక్త బృందం వెల్లుతున్న ఓ వాహనం ఆపి పార్కింగ్ సిబ్బంది దుర్భాసలాడుతూ భయభ్రాంతులకు గురిచేశారు. అటుగా వెళ్తున్న ప్రత్యేక్ష సాక్షి అయినా వార్త ప్రతినిధిని వెంటనే పోలీసులకు పోన్ చేసి భక్తులకు భద్రత కల్పించాలని కరోగా, వెంటనే స్పందించిన పోలీసులు సద్ది చెప్పి పార్కింగ్ సిబ్బంది నుండి కాపాడి భక్తులను అక్కడనుంచి పంపించేశారు. అయితే పార్కింగ్ సిబ్బంది స్థానికులను సైతం హడలెట్టిస్తున్నారు. పార్కింగ్ పై నిత్యం పత్రికలలో వార్తలు వచ్చినా పట్టించుకునే నాథుడే లేదు. గత కొన్నేళ్ళుగా అధికార పార్టీ నాయకులే బినామీగా తన అనుచరులు చేత ఉన్న టెండర్ దక్కించుకుని పంచాయితీకి కోట్లాది రూపాయిలు కట్టకుండా, పంచాయితీ లెక్కలు బయటికి పోకుండా గుటకాయ స్వాహా చేస్తున్నారన్నది అక్షర సత్యం. దీనిపై ఇప్పటికే స్థానిక పార్టీల నాయకులు కూడా తగిన ఆధారాలతో జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకువెళ్లి దర్యాప్తు కోరుతున్నట్లు తెలుస్తుంది. ఏదేమైనా ఇప్పటికైనా టిటిడి, పంచాయితీ ఉన్నతాధికారులు పార్కింగ్ సిబ్బంది ఆగడాలపై కఠినమైన చర్యలు తీసుకోవాలని పలువురు డిమాండ్ చేస్తున్నారు.



భక్తులతో వాగ్వివాదం చేస్తున్న పార్కింగ్ సిబ్బంది, సర్దిచెబుతున్న పోలీసులు

# ముఖ్యమంత్రి పర్యటన కోసం ముందస్తు భద్రత

రేణిగుంట, జూలై 19 ప్రభాతవార్త:

రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి శుక్రవారం తిరుపతి జిల్లా వెంకటగిరి పట్టణంలో వైఎస్ఆర్ నేతన్న నేస్తం కార్యక్రమంలో పాల్గొనడానికి వస్తున్న నేపథ్యంలో బుధవారం జిల్లా అధికారులు(ఏఎస్ఎల్) ముందస్తు భద్రత ఏర్పాట్లు సమీక్షించారు. చిన్నపాటి లోపాలకు తావివ్వరాదని జిల్లా కలెక్టర్ కె.వెంకటరమణారెడ్డి దిగు స్థాయి అధికారులను ఆదేశించారు. బుధవారం ఉదయం రేణిగుంట విమానాశ్రయంలో సంబంధిత అధికారులు తీసుకోవాల్సిన చర్యలపై జిల్లా కలెక్టర్ కె.వెంకటరమణారెడ్డి, జిల్లా ఎస్పీ పరమేశ్వరరెడ్డితో కలసి భద్రతపై పలుసూచనలు చేశారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి శుక్రవారం ఉదయం ప్రత్యేక విమానంలో ఉదయం 9.15 గంటలకు రేణిగుంట విమానాశ్రయం వచ్చి హెలిప్యాడ్‌లో 9.45 గంటలకు విశ్వోదయ జూనియర్ కళాశాల మైదానం హెలిప్యాడ్ చేరుకుంటారన్నారు. వెంకటగిరిలోకార్యక్రమాలు ముగించుకుని హెలిప్యాడ్‌లో రేణిగుంట విమానాశ్రయం వచ్చి ప్రత్యేక విమానంలో గన్నవరం వెళ్తారన్నారు. భద్రతా ఏర్పాట్లు పగడ్బందీగా ఉండాలని సూచించారు. వైద్యశాఖ స్పెషలిస్టు డాక్టర్లు, అంబులెన్స్, సేఫ్ రూమ్, అడ్వాన్స్ లైఫ్ సపోర్టు అంబులెన్స్, ఫైర్ అధికారులు ఫైర్ సేఫ్టీ చర్యలు ఫుడ్ సేఫ్టీ తదితర శాఖలు తీసుకోవాల్సిన చర్యలపై పలు సూచనలు చేశారు. ఎస్పీ పరమేశ్వరరెడ్డి మాట్లాడుతూ బందోబస్తు పటిష్ఠంగా ఉండాలని విధులు కేటాయించిన పోలీసు అధికారులకు, పోలీసులకు భద్రతపై సూచనలు చేశారు. కార్యక్రమంలో శ్రీకాళహస్తి ఆర్డీవో రామారావు, ఎయిర్‌పోర్టు సీఎస్‌వో రాజశేఖర్‌రెడ్డి, డిప్యూటీ కమాండెంట్ కున్వర్ బహదూర్, ఏఎస్పీలు కులశేఖర్, విమలకుమారి, వెంకట్రావు, ముని రామయ్య, డీఎస్పీలు భవ్యశ్రీ, గిరిధర్, రవీంద్రరెడ్డి, రుయా ఆస్పత్రి సూపరింటెండెంట్ రవి ప్రభు, డీఎంహెచ్‌వో శ్రీహరి, జిల్లా ఆర్‌బీ అధికారి సుధాకర్‌రెడ్డి, ఇన్‌స్పెక్టర్ రెడ్డెప్పరెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# తవణంపల్లెలో విజృంభిస్తున్న డెంగ్యూ

## -రెండు రోజుల్లో ఐదు కేసులు నమోదు

**తవణంపల్లె, జూలై 19 ప్రభాతవార్త:**

మండలంలోని పలు గ్రామాల్లో డెంగ్యూ, చికెన్ గున్యా వ్యాధులు విజృంబిస్తుండడతో మండల ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. గత రెండు రోజుల్లో వేర్వేరు గ్రామాల్లో ఐదు డెంగ్యూ కేసులు, ఒక చికెన్ గున్యా కేసు అధికారికంగా నమోదయ్యాయి. వర్షాకాలం ప్రారంభం కాకముందే అంటువ్యాధులు ప్రబలుతుండడంతో ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. సాధారణంగా మండలంలోని అటవీ సరిహద్దు గ్రామాల్లో విషజ్వరాలు, అంటువ్యాధులు ప్రబలుతుంటాయి. అయితే ఈఏడాది అటవీ సరిహద్దు గ్రామాలతో పాటు మండలంలోని వేర్వేరు గ్రామాల్లో డెంగ్యూ వా ్యధి కేసులు నమోదయ్యాయి. వ్యాధి సోకిన వారు వివిధ ప్రాంతాల్లోని ఆస్పత్రుల్లో చికిత్స పొందుతున్నారు. ఈమేరకు మండలంలోని సరకల్లుకు చెందిన కె.జ్యోత్స్న(13), నల్లిశెట్టిపల్లెకు చెందిన బి.సంతోష్(9) డెంగ్యూ వ్యాధి సోకి వేలూరు సీఎంసీలో చికిత్సలు



పొందుతుండగా తవణంపల్లెకు చెందిన ఎస్.సుబ్రమణ్యం(82) అనే వ్యక్తి డెంగ్యూ వ్యాధితో చిత్తూరు ప్రభుత్వ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారు. అలాగే అరగొండ బీసీ.కాలనీకి చెందిన పి.మాధవి(31), అరగొండకు చెందిన డి.పవన్‌సాయి(15) అనే వ్యక్తులకు డెంగ్యూ వ్యాధి సోకగా కె.కుమారి(42) అనే మహిళకు చికెన్‌గున్యా వ్యాధి సోకినట్లు అరగొండలోని ఓ ప్రయివేటు ఆస్పత్రిలో చికిత్సలు పొందుతున్నట్లు తెలుస్తోంది. అలాగే పలు గ్రామాల్లో ప్రజలు విష జ్వరాలతో బాధపడుతున్నట్లు తెలుస్తోంది. మండలంలో నలుగురు వైద్యాధికారులు, క్షేత్రస్థాయి సిబ్బంది పనిచేస్తున్నప్పటికి అంటువ్యాధులు రోజురోజుకి విజృంభిస్తుండడంతో మండల ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. గత కొద్ది రోజులుగా మండలంలోని పలు గ్రామాల్లో అంటువ్యాధుల కారక దోమల బెడద తీవ్రంగా వుండడం, అధికారులు సక్రమంగా దోమల నివారణ చర్యలు చేపట్టకపోవడం, పలు గ్రామాల్లో పారిశుద్యం అధ్వాన్నంగా వుండడంతో విషజ్వరాలు విస్తృతంగా ప్రబలుతున్నట్లు తెలుస్తోంది. అధికారులు చర్యలు తీసుకుని అంటువ్యాధులు ప్రబలకుండా దోమల నివారణ చర్యలు చేపట్టాలని ప్రజలు కోరుతున్నారు. ఇదిలా వుండగా డెంగ్యూ వ్యాధి సోకిన గ్రామాల్లో మండల వైద్య సిబ్బంది దోమల నివారణ చర్యలు చేపట్టారు. ఇందులో భాగంగా అరగొండ గ్రామ పంచాయతీలో కార్యదర్శులు చైతన్యకుమార్, మహేష్‌ల ఆధ్వర ్యంలో సిబ్బంది దోమల నివారణ చర్యలు చేపట్టారు.

# చిత్తూరు డివిజన్

చిత్తూరు, గంగాధరనెల్లూరు, పూతలపట్టు, పలమనేరు, కుప్పం

## చనిపోయిందని తప్పుడు సర్టిఫికెట్లతో భూమి రిజిస్ట్రేషన్

### - న్యాయం చేయాలని రిజిస్ట్రార్‌ను ఆశ్రయించిన మహిళ.. పోలీసులకు ఫిర్యాదు

కుప్పం, జూలై 19 ప్రభాతవార్త

బతికున్న ఓ మహిళ చనిపోయిందని ఆమె భర్త తానేనని ఆ మహిళ పేరిట ఉన్న భూములను విక్రయించి రిజిస్ట్రేషన్ చేసేశాడు. ఈ స్థలం ముగ్గురి చేతులు మారింది. ఈ నేప థ్యంలో తాను బతికే ఉన్నాను సారూ నాకు న్యాయం చేయండి అంటూ బాధిత మహిళ బుధవారం కుప్పం సబ్ రిజిస్ట్రార్ కార్యాల యంకు చేరుకుంది. ఈ నేపథ్యంలో జరిగిన వ్యవహారంపై కుప్పం సబ్ రిజిస్ట్రార్ వెంకటసుబ్బయ్య పోలీసులకు ఫిరా ్యదు చేశారు. ఈ సంఘటనకు సంబంధించి బాధితురాలు, సబ్ రిజిస్ట్రార్ తెలిపిన మేరకు వివరాలిలా.. తమిళనాడు రాష్ట్రం రవివర్మ, కాంచన రవి వర్మ భార్యభర్తలు. వీరికి గుడుపల్లె మండలం నలగాంపల్లి వద్ద సర్వే నెం 11/2లో కొంత భూమి కలదు. కాగా గతేడాది అక్టోబర్ 21న రవివర్మ అనే రవిపెరుమాళ్ అనే వ్యక్తి తన భార్య చనిపోయిందని ఆమె డెత్ సర్టిఫికెట్ చూపించి ఆమెకు గల భూమిని (దస్తావేజు నెం 4963/2022) తమిళనాడు రాష్ట్రం ఫాతిమానగర్‌కు చెందిన గౌస్ బాషాకు 3.30లక్షలకు విక్రయించేశాడు. అయితే తాను మృతి చె ందలేదని బ్రతికే ఉన్నానంటూ కాంచన రవివర్మ కుప్పం సబ్ రిజిస్ట్రార్‌ను ఆశ్రయించింది. ఈ విషయంగా రికార్డులు పరిశీలించగా రవివర్మ, గౌస్‌బాషా, దస్తావేలు లేఖరి చిరంజీవి, సాక్షులు మురుగేష్, అరుణ్‌కుమార్‌లు మోసపూరిత ఉద్దేశాలతో తప్పుడు ధృవీకరణ పత్రాలు సమర్పించి రిజిస్టర్ చేసుకున్నారన్నారు. ఈ భూములకు సంబంధించి గౌస్ బాషా శివశంకర్ అనే వ్యక్తికి రిజిస్టర్ చేయగా శివశంకర్ బంగారుపేటకు చెందిన విమల్‌కుమార్‌కు రిజిస్టర్ చేశాడు. అలాగే బెగ్గిలపల్లి నాగభూషణం సైతం ఓ దస్తావేజును రిజిస్టర్ చేసుకున్నాడన్నారు. ఈ వ్యవహారంపై పోలీసులు తగు చర్యలు తీసుకుని బాధితురాలికి న్యాయం చేయాలని కోరుతూ సబ్ రిజిస్ట్రార్ పోలీసులకు ఫిర్యాదు చేశాడు.



రిజిస్ట్రార్‌కు ఫిర్యాదు చేస్తున్న బాధిత మహిళ కాంచన

## నేడు ఉచిత హోమియో వైద్యశిబిరం

శ్రీకాళహస్తి, జూలై 19 ప్రభాతవార్త

శ్రీకాళహస్తీశ్వరాలయం దేవస్థానం ప్రాధమిక ఆరోగ్యకేంద్రం లో ఉచిత హోమియో వైద్యశిబిరాన్ని గురువారం ఏర్పాటు చేసినట్లు ఇఓ కె వి సాగర్‌బాబు బుధవారం ఓ ప్రకటనలో తెలిపారు. ఉదయం 10.30 నుంచి మధ్యాహ్నం 3గంటల వరకు డాక్టర్ కేర్ హోమియోపతివారు క్యాంపును నిర్వహించుటకు ముందుకు వచ్చారని తెలిపారు. ఈ ఉచిత మెడికల్ క్యాంప్‌ను పట్టణ ప్రజలు కూడా సద్వినియోగం చేసుకోవాలని పిలుపు నిచ్చారు.

## గోవు దూడ వితరణ

శ్రీకాళహస్తి, జూలై 19 ప్రభాతవార్త



శ్రీకాళహస్తీశ్వరాలయంలో నిర్వహిస్తున్న గోశాలకు బుధవారం ఏర్పేడు మండలం చింతబాల ప్రసాద్ వారి కుటుంబసభ్యులు ఆవుదూడను విరాళంగా అందించారు. వాటి నిర్వహణకు రూ.5వేలు విరాళంగా అందించారు. వారికి ఆలయమర్యాదలతో వేదపండితులతో ప్రత్యేకాశీర్వచనాలుఅ ందించారు. ఈకార్యక్రమా ల్లో గోశాల పర్యవేక్షకులు సురేష్‌రెడ్డి, గోశాల అర్చకులు గోవిందశర్మ, బాలిశెట్టి నరసింహులు, పసలకుమారస్వామి తదితరులుపాల్గొన్నారు.

## నేటి నుంచి రెండు రోజుల పాటు విఆర్‌ఓల నిరసన

.తొట్టంబేడు, జూలై 19 ప్రభాతవార్త



రాష్ట్ర గ్రామ రెవెన్యూ సహాయకుల సంఘం రాష్ట్ర కమిటీ ఈనెల 8వ తేదీన జరిగి సమావేశంలో ప్రభుత్వం విఆర్‌ఓలకు ఇచ్చినటువంటి హామీలైన పే స్కేలు అమలు చేయాలని, 60 సంవత్సరాలు పైబడిన ప్రతి విఆర్‌ఏ కుటుంబంలో ఒకరికి ఉద్యోగం ఇవ్వాలని, పరీక్షలేకుండా గ్రేడ్-1 పదోన్నతుల కల్పించాలని కోరుతూ నిరసన కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తహశీల్దార్ సుధీర్‌రెడ్డికి విఆర్‌ఏల సంఘ అధ్యక్షురాలు, కె.భవాని, ఉపాధ్యక్షులు జి.సుబ్రమణ్యం, జి.ఆదిలక్ష్మి, పి.ధనమ్మ, మండల కార్యదర్శి కె.తిరుపాలు, గున్నయ్య తదితరులు ముందస్తు వినతిపత్రాన్ని అందించారు. ఈనెల 20,21తేదీల్లో అన్ని మండలాల్లో దీక్షతో పాటు ఆగస్టు 7,8తేదీల్లో జిల్లా కేంద్రాల్లో దీక్షచేపడుతున్నట్లు తెలిపారు. ఆగస్టు 25న జగనన్నకు చెబుదాం ఛలో విజయవాడకు వెళ్ళడం జరుగుతుందన్నారు.

## రాష్ట్రంలో మహిళల ప్రాణాలకు రక్షణ లేదా

**- తెలుగుమహిళ అధ్యక్షురాలు అనసూయ**

కుప్పంరూరల్, జూలై 19 ప్రభాతవార్త



రాష్ట్రంలోని మహిళలకు వైకాపా పాలనలో రక్షణ లేకుండా పోతోందని కుప్పం నియోజకవర్గ తెలుగుమహిళ అధ్యక్షురాలు అనసూయ పేర్కొన్నారు. బుధవారం మహిళలకు రక్షణ కల్పించాలని కోరుతూ తెలుగు మహిళలు కుప్పం అంబేద్కర్ విగ్రహం ఎదుట ప్లకార్డులతో నిరసన తెలిపారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ ఎనిమిది గంటలకు ఓసారి రాష్ట్రంలో మహిళలపై ఏదో ఓ చోట అఘాయిత్యాలు, దాడులు జరుగుతున్నాయన్నారు. నాలుగేళ్ల సిఎం జగన్‌రెడ్డి పాలనలో మిస్సింగ్ కేసులు 70శాతం పెరిగాయన్నారు. మైనర్ బాలికలపై అత్యాచారాలు జరుగుతున్నాయన్నారు. దీంతో మహిళలు, యువతులకు రక్షణ కరువైందన్నారు. మహిళల పక్షపాతి అనే ముఖ్యమంత్రి మహిళలకే రక్షణ కల్పించడంలో విఫలమయ్యారని విమర్శించారు. రానున్న రోజుల్లో మహిళలు అధికార పార్టీకి తగు బుద్ధి చెప్పడం ఖాయమన్నారు. కార్యక్రమంలో మహిళా నేతలు వసంతమ్మ, చంద్రకళ, సుగుణమ్మ, యశోదమ్మ, స్వాతి, తిరుమగళ్, తెలుగు మహిళలు పాల్గొన్నారు.

## కుప్పం గ్రంథాలయానికి నూతన పుస్తకాలు

కుప్పంరూరల్, జూలై 19 ప్రభాతవార్త

కుప్పం, గుడుపల్లె గ్రంథాలయాలకు జిల్లా గ్రంథాలయ సంస్థ అధ్యక్షురాలు మధుబాల ఆదేశాలతో కొత్త పుస్తకాలు వచ్చాయని గ్రంథాలయ అధికారిణి సత్యవాణి తెలిపారు. కుప్పంకు 1888 జనరల్ పుస్తకాలు, గుడుపల్లెకు 874 జనరల్ పుస్తకాలు అందుబాటులో వచ్చాయన్నారు. వివిధ పోటీ పరీక్షలకు సంబంధించినయాభైపుస్తకాలు వచ్చాయన్నారు. పాఠకులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## వరసిద్దుని సన్నిధిలో ఆర్టీసీ వైస్ ఛైర్మన్

కాణిపాకం, జూలై 19 ప్రభాతవార్త:

ఏపీఎస్ ఆర్టీసీ వైస్ ఛైర్మన్ విజయానందరెడ్డి బుధవారం కుటుంబసమేతంగా కాణిపాకం శ్రీవరసిద్ది వి నా య ్క స్వా వి ం వా రి ని దర్శించుకున్నారు. ఆలయ దర్శనార్థం వచ్చిన ఆయనకు ఆలయ ఛైర్మన్ ఎ.మోహన్‌రెడ్డి, అర్చకులు ఆలయ మర్యాదలతో రాజగోపురం వద్ద ఘనంగా స్వాగతం పలికి దర్శన ఏర్పాట్లు చేశారు. అనంతరం ఆయన స్వామివారి సేవలో పాల్గొన్నారు. ఆయన వేదమంపడపంలో వేదపండితులు ఆశీర్వచనం చేసి స్వామివారి శేషవస్త్రాలను, ప్రసాదాలను అందజేశారు. అనంతరం శ్రీవీరాంజనేయస్వామి ఆలయం, నవగ్రహ ఆలయంలలో కూడా పూజలు నిర్వహించారు. ఆయన వెంట టెంపుల్ ఇన్స్‌పెక్టర్ బాబు, స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## అందరి సంక్షేమమే జగనన్న లక్ష్యం

**-రాష్ట్ర పాల ఏకిరి కార్పొరేషన్ ఛైర్మన్**

బంగారుపాళ్యం, జూలై 19 ప్రభాతవార్త:



ప్రజలందరి సంక్షేమమే సీఎం జగన్ లక్ష్యమని రాష్ట్ర పాల ఏకిరి కార్పొరేషన్ చైర్మన్ ఎంబి.కుమార్‌రాజా అన్నారు. బుధవారం మొగిలి సచివాలయ కార్యాలయంలో జగనన్న సురక్ష కార్యక్రమం అధికారులు చేపట్టారు. ఈసమావేశంలో పాల్గొన్న కుమా రాజా మాట్లాడుతూ ప్రతి పేదవాడు సంతోషంగా వుండాలని లక్ష్యంతో జగనన్న నవరత్నాలను తీసుకొచ్చాడని పేర్కొన్నారు. ప్రస్తుతం జగనన్న సురక్ష కార్యక్రమంలో ఇంకనూ లబ్ది పొందని అర్హులను అధికారులు గుర్తిస్తున్నారని చెప్పారు. రాష్ట్రంలో అర్హత వుండి లబ్ది పొందని వారికి లబ్ది చేకూరేలా చర్యలు ప్రభుత్వం తీసుకుంటుందని పేర్కొన్నారు. ఈసమావేశంలో లబ్దిదారులకు కుట, ఆదాయ ధృవీకరణ పత్రాలను ఆయన పంపిణీ చేశారు. ఇందులో స్థానిక సర్పంచ్ మనోహరి శేఖర్‌రెడ్డి, సింగిల్‌విండో ఛైర్మన్ దత్తాత్రేయరెడ్డి తహసీల్దార్ బెన్‌రాజ్, ఎంపీడీఓ మధుసూదన్‌రెడ్డి, గ్రామ కార్యదర్శి కవిత పలువురు వైకాపా నాయకులు, అధికారులు పాల్గొన్నారు.

## 27న కాణిపాకం పాలకమండలి సమావేశం

కాణిపాకం, జూలై 19 ప్రభాతవార్త

కాణిపాకం శ్రీవరసిద్ది వినాయకస్వామివారి దేవస్థానం పాలకమండలి సమావేశం ఈనెల 27న జరుగుతుందని ఆలయ ఈఓ ఎ.వెంకటేశు తెలిపారు. ఈమేరకు స్థానిక ఈఓ కార్యాలయ సమావేశ మందిరంలో ఆలయ ఛైర్మన్ ఎ.మోహన్‌రెడ్డి అధ్యక్షతన ఉదయం 11 గంటలకు జరిగే పాలకమండలి సమావేశంకు సభ్యులు తప్పక హాజరు కావాలని తెలిపారు.

# గూడూరు డివిజన్

గూడూరు, సూళ్లూరుపేట, వెంకటగిరి నియోజకవర్గాలు

## మాజీ రాజ్యసభ సభ్యులు కేవీపీని కలిసిన డాక్టర్ మస్తాన్ యాదవ్

వెంకటగిరి, జులై 19, ప్రభాతవార్త:



ఉమ్మడి రాష్ట్ర మాజీ ప్రభుత్వ సలహాదారు మాజీ రాజ్యసభ సభ్యులు కేవీపీ రామచంద్రరావును సీనియర్ టీడీపీ నాయకులు డాక్టర్ మస్తాన్‌యాదవ్ మర్యాదపూర్వకంగా కలిశారు. కేవీపీకి పుష్పగుచ్ఛం అందజేశారు. వెంకటగిరి నియోజకవర్గంతో కేవీపీకి సంబంధాలు ఉండడంతో ఆయనను కలిసి పలు అంశాలపై చర్చించారు.

## సిఎం సభకు వాకాడు నుండి వంద బస్సులు

వాకాడు, జులై 19, ప్రభాతవార్త



ఈ నెల 21న రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి వెంకటగిరికి వస్తున్న నేపథ్యంలో వాకాడు, కోట, చిట్టమూరు మండలాల నుండి 100 బస్సులలో వైకాపా నాయకులు, కార్యకర్తలు, నేదురుమల్లీ అభిమానులు, తరలి వెళ్లేందుకు వారి అభీష్టం మేరకు విస్తృత ఏర్పాట్లు చేస్తున్నట్లు వాకాడు సొసైటీ ఛైర్మన్ కొడవలూరు దామోదర్ తెలిపారు. బుధవారం వాకాడులో స్థానిక విలేకరులతో ఆయన మాట్లాడుతూ వాకాడుకు వెంకటగిరికి ఉన్న అనుబంధం అందరికీ తెలిసిందే. వెంకటగిరి నుండి ఎమ్మెల్యేగా ఎన్నికైన నేదురుమల్లి జనార్ధన్ రెడ్డి ముఖ్యమంత్రి అయ్యారు. ఆ తర్వాత జనార్ధన్ రెడ్డి సతీమణి రాజ్యలక్ష్మి రెండు ధపాలుగా ఎమ్మెల్యేగా ఎన్నికై, మంత్రిగా పని చేసిన విషయం తెలిసిందే, వెంకటగిరితో వాకాడుకు ఎంతో ప్రత్యేక అనుబంధం ఉంది. అందులోనూ ప్రప్రదంగా రాష్ట్ర ముఖ్య ముఖ్యమంత్రి, ఎంపి, స్వర్గీయ డాక్టర్ నేదురుమల్లి జనార్ధన్ రెడ్డి కాంస్య విగ్రహాన్ని సిఎం జగన్‌మోహన్ రెడ్డి చేతులు మీదుగా ఆవిష్కరిస్తున్న తరుణంలో ఎంతో ఉత్సాహముతో ఆయన అభిమానులు, వైకాపా నాయకులు, కార్యకర్తలు ఆ కార్యక్రమానికి తరలి వెళ్లేందుకు ఉత్సాహం చూపుతున్నారు. వ్యవసాయ సలహా మండల అధ్యక్షులు అజిత్ కుమార్ రెడ్డి, విజయభాస్కర్ రెడ్డి, జడ్పిటిసి రామకృష్ణ, ఎంపిపి కృష్ణారెడ్డి, సుధాకర్ నాయుడు, మాజీ ఎంపిపి మధుసూదన్ రెడ్డి, సర్పంచ్ నాగరాజు, కిషోర్ కుమార్, పాపా రెడ్డి రాజశేఖర్ రెడ్డి, నాయకులు అన్నారు.

## సీనియర్ టిడిపి నేత మృతి

దొరవారిసత్రం, జూలై 19 ప్రభాతవార్త

దొరవారిసత్రం మండలం లింగంపాడు గ్రామానికి చెందిన కంకణాలపాటి వెంకటేశ్వర్లు (46) అనారోగ్యంతో మంగళవారం మృతిచెందారు. వివరాలిలా ఉన్నాయి. వారంరోజుల క్రితం కంకణాలపాటి వెంకటేశ్వర్లు అనారోగ్యం కారణంగా కేరళలో చికిత్స పొందుతూ మృతిచెందినట్లు స్థానికులు తెలిపారు. బుధవారం తెలుగుదేశం పార్టీ నాయకులు వెంకటేశ్వర్లు మృతదేహాన్ని తీసుకురావడంతో బంధువులు, గ్రామస్థులు భారీగా తరలివచ్చారు. నివాళి అర్పించారు. ఆయన చేసిన సేవలను గుర్తు చేసుకున్నారు. వెంకటేశ్వర్లు మృతికి పలువురు నాయకులు సంతాపం తెలిపారు.

## అర్హులందరికీ సంక్షేమ పథకాలు

**- ఎంపిడిఓ భవాని**

కోట, జూలై 19 ప్రభాతవార్త



అర్హులైన వారందరికీ ప్రభుత్వం సంక్షేమ పథకాలు అందిస్తుందని ఎంపిడిఓ మారెళ్ల భవాని అన్నారు. బుధవారం మండలంలోని చంద్రశేఖరపురం గ్రామ సచివాలయంలో జగనన్న సురక్ష కార్యక్రమంలో ఆమె ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. ప్రభుత్వం సచివాలయ వ్యవస్థకు అనుసంధానంగా పనిచేస్తున్న వలంటీర్ల ద్వారా గడప గడపకు సంక్షేమ పథకాలు అందజేస్తుందన్నారు. ఈ నాలుగేళ్లలో అర్హత ఉండి పథకాలు రాని వారు ఉంటే అటువంటి వారు మరోసారి వలంటీర్ల ద్వారా పథకాలకు దరఖాస్తులు చేసుకోవచ్చని తెలిపారు. 11 రకాల ఉచిత సేవలను ప్రభుత్వం ఉచితంగా అందిస్తుందన్నారు. చంద్రశేఖరపురంలో 680 మందికి వివిధ రకాల సర్టిఫికెట్లు అందజేసినట్లు ఎంపిడిఓ తెలిపారు. అనంతరం ఇఓపిఆర్‌డి కిరణ్‌కుమార్ మాట్లాడుతూ ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను వివరించారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి దాసరి అంజమ్మ, ఉప సర్పంచ్ పల్లిముల్లు విజయసారధిరెడ్డి, సచివాలయ ఉద్యోగులు, వలంటీర్లు పాల్గొన్నారు.

## జగనన్న సురక్షను సద్వినియోగం చేసుకోండి

**- తహశీల్దార్ పద్మావతి**

కోట, జూలై 19 ప్రభాతవార్త





ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న జగనన్న సురక్ష పథకాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని తహశీల్దార్ పద్మావతి కోరారు. బుధవారం కొత్తపట్నం సచివాలయంలో జగనన్న సురక్ష కార్యక్రమంలో ఆమె ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. ఈ నాలుగేళ్ల కాలంలో అర్హులైన వారు పథకాలు లబ్ధి పొందకపోతే జగనన్న సురక్షలో దరఖాస్తులు చేసుకోవచ్చని సూచించారు. అనంతరం వైసీపీ నాయకులు ప్రసాద్ గౌడ్ మాట్లాడుతూ పార్టీలకు, కులాలకు అతీతంగా అర్హతే ప్రామాణికంగా పథకాలను చేరవేస్తున్న వైసీపీ ప్రభుత్వాన్ని మరోసారి ఆశీర్వదించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ తిరుపాలయ్య, ఉప సర్పంచ్ ప్రసాద్‌గౌడ్, కార్యదర్శి అల్లాబక్షు, సచివాలయ ఉద్యోగులు, వలంటీర్లు పాల్గొన్నారు.

## కుటుంబ సమస్యలతో మహిళ ఆత్మహత్య

తడ, జూలై 19 ప్రభాతవార్త

తడ మండలం రామాపురం పంచాయతీ పరిధిలోని స్వామిరెడ్డికండ్రిగలో పేరాపాలెం సెల్వి (30) కుటుంబ సమస్యలతో పురుగుల మందు తాగి ఆత్మహత్యకు పాల్పడినట్లు పోలీసులు తెలిపారు. రెండురోజుల క్రితం సెల్వి ఇంట్లోనే పొలం పనులకు తెచ్చి ఉన్న పురుగు మందు తాగినట్లు ఆమె తల్లి జ్యోతి పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదులో పేర్కొన్నారు. అదే గ్రామానికి చెందిన వ్యక్తితో తన కూతురు వివాహం జరిగిందని, అయితే కొద్దిరోజులుగా కుటుంబ సమస్యలు ఉన్నట్లు తెలిసిందని ఫిర్యాదులో పేర్కొన్నారు. మొదట చికిత్స నిమిత్తం తమిళనాడులోని ఎళావూరు, అనంతరం చెన్నైకి తీసుకెళ్లినప్పటికీ ఫలితం లేకపోయిందని పేర్కొన్నారు. బుధవారం తెల్లవారుజామున ఆమె మృతిచెందడంతో తడ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## రోడ్డు ప్రమాదంలో తమిళనాడు వాసి మృతి

తడ, జూలై 19 ప్రభాతవార్త

తడ మండలం కారూరుమిట్ట వద్ద జాతీయ రహదారిపై మంగళవారం జరిగిన ఒక రోడ్డు ప్రమాదంలో తమిళనాడు వాసి మృతిచెందాడు. తడ పోలీసుల కథనం మేరకు, తమిళనాడులోని బాటకుప్పానికి చెందిన వి.అరుల్ (37) కారూరుమిట్ట చెక్‌పోస్టు వద్ద నుంచి ఆరంబాకం వెళుతుండగా గుర్తుతెలియని వాహనం ఢీకొనడంతో మృతిచెందాడు. అతన్ని హుటాహుటిన మొదట తడలో, అనంతరం చెన్నైలోని ఆసుపత్రికి తరలించినప్పటికీ మంగళవారం అర్ధరాత్రి మృతిచెందినట్లు చెప్పారు. ఈ మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## నెల రోజుల పాటు ఇంటింటా ఓటరు సర్వే

కోట, జులై 19 ప్రభాత వార్త

జిల్లా వ్యాప్తంగా ఓటర్ల జాబితా సవరణలో మార్పులు, చేర్పులు సంబంధించిన కార్యక్రమాన్ని పక్కాగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ కె. వెంకటరమణరెడ్డి కోరారు. బుధవారం ఆయన నియోజక వర్గ ఇఆర్‌ఓలతో విడియో కాన్ఫరెన్స్‌లో మాట్లాడారు. ఈనెల 21 నుంచి ప్రారంభం కానున్న ఇంటింటి సర్వే వివిధ అంశాలపై కలెక్టర్ సమీక్షించారు. ఓటరు జాబితాలను పారదర్శకంగా తయారు చేసేందుకు అధికారులు సహకరించాలన్నారు. ఆగస్టు 21 వరకు బీఎల్‌ఓలు ఇంటింటికి వెళ్లి ఓటరు జాబితాల్లో కొత్తగా పేర్ల, నమోదు, తొలగింపులు. సవరణలకు సంబంధించిన సమాచారం సేకరించాలన్నారు. పేర్లు తొలగింపునకు పారం 6,7,8, నిబంధనలు తప్పని సరిగా పాటించాలన్నారు. ఆగస్టు 22 నుంచి సెప్టెంబర్ 29 వరకు జాబితా సవరణ అవసరమైన చోట పోలింగ్ కేంద్రాలు మార్పులకు ప్రతిపద నాలు సిద్ధం చేయాలని కోరారు. రాజకీయ పార్టీల నాయకులు ఇచ్చే సూచనలు పరిగణలోకి తీసుకొవాలన్నారు.

## అక్రమం గా ఇసుక తరలిస్తున్న ట్రాక్టర్ పట్టివేత

నాయుడుపేట, జూలై 19 ప్రభాతవార్త



అక్రమంగా ఇసుకను తరలిస్తున్న ట్రాక్టర్‌ను పట్టుకొని ఇద్దరిపై కేసు నమోదు చేసినట్లు నాయుడుపేట సెబ్ సీఐ ఆర్‌యూవీఎస్ ప్రసాద్ తెలిపారు. నాయుడుపేట సెబ్ కార్యాలయంలో బుధవారం ఆయన వివరాలు వెల్లడించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నాయుడుపేట నుంచి వెంకటగిరి వెళ్లే రహదారిపై అక్రమంగా ఇసుక తరలిస్తున్నట్లు సమాచారం రావడంతో దాడులు నిర్వహించినట్లు ఆయన తెలిపారు. ఈ దాడుల్లో అక్రమంగా ఇసుక తరలిస్తున్న ట్రాక్టర్‌ను స్వాధీనం చేసుకొని సుమన్, శ్రీనివాసులు అనే ఇద్దరిపై కేసు నమోదు చేసినట్లు తెలిపారు. ట్రాక్టర్‌ను నాయుడుపేట పోలీసులకు అప్పగించినట్లు తెలిపారు.

## అన్ని వర్గాల సంక్షేమమే సీఎం జగన్ ధ్యేయం

**- మున్సిపల్ ఛైర్‌పర్సన్ కటకం దీపిక**

నాయుడుపేట, జూలై 19 ప్రభాతవార్త



రాష్ట్రంలో అన్ని వర్గాల ప్రజల అభ్యున్నతే ధ్యేయంగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పాలన సాగిస్తున్నారని నాయుడుపేట మున్సిపల్ ఛైర్‌పర్సన్ కటకం దీపిక అన్నారు. బుధవారం నాయుడుపేట మున్సిపాలిటీ పరిధిలోని బిఎంఆర్ నగర్, బేరిపేట సచివాలయాల పరిధిలో నిర్వహించిన జగనన్న సురక్ష కార్యక్రమంలో మున్సిపల్ ఛైర్‌పర్సన్ కటకం దీపిక పాల్గొన్నారు. ఈ సందర్భంగా పలువురు లబ్ధిదారులకు ధ్రువీకరణ పత్రాలు అందజేశారు. అనంతరం మున్సిపల్ ఛైర్‌పర్సన్ మాట్లాడుతూ కరోనా మహమ్మారి కారణంగా రాష్ట్రం ఆర్థికంగా కుంటుపడినప్పటికీ ప్రజా శ్రేయస్సు ధ్యేయంగా ఎన్నో సంక్షేమ పథకాలను యధావిధిగా కొనసాగించిన ఘనత ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికే దక్కుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మేనేజర్ ఖాదర్ మొహిద్దీన్, మున్సిపల్ వైస్ ఛైర్మన్ ఎస్‌కె రఫీ, జెసిఎస్ కన్వీనర్ చదలవాడ కుమార్, వైసీపీ నాయకులు కటకం జయరామయ్య, పేట చంద్రారెడ్డి, సాధుమోహన్, వలంటీర్లు, సచివాలయ ఉద్యోగులు పాల్గొన్నారు.

## ఆంధ్రప్రదేశ్‌లో సంక్షేమ పథకాలు దేశానికి ఆదర్శం

**- స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ ఛైర్‌పర్సన్ పొణకా దేవసేనమ్మ**

గూడూరు, జూలై 19 ప్రభాతవార్త



ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి చేపట్టిన ప్రజా సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలు ఆదర్శంగా నిలిచాయని స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ ఛైర్‌పర్సన్ పొణకా దేవసేనమ్మ అన్నారు. బుధవారం గూడూరు పట్టణంలో నూతనంగా నిర్మించిన రైతు బజార్‌ను ప్రారంభించేందుకు వచ్చిన మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డికి ఆమె ఘనస్వాగతం పలికారు. పూలమాలలు వేసి శాలువాలతో సత్కరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వచ్చే ఎన్నికల్లో ప్రతిపక్షాలన్నీ ఏకమైనా ప్రజల ఆశీస్సులు ఉన్న ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వాన్ని ఓడించలేరని స్పష్టం చేశారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం అభివృద్ధి చెందుతున్న విషయాన్ని ప్రపంచ దేశాలు, ఇతర రాష్ట్రాలు గుర్తించాయని తెలిపారు. ప్రభుత్వం పనితీరును ఇతర రాష్ట్రాల ముఖ్యమంత్రులు కూడా ప్రశంసించడం అందరూ గమనిస్తున్నారని తెలిపారు. ప్రతిపక్షాలు ప్రభుత్వంపై బురదచల్లడం తగదని అన్నారు. ప్రతిపక్షాల అబద్ధపు మాటలను ప్రజలు నమ్మే పరిస్థితుల్లో లేరన్నారు. రానున్న ఎన్నికల్లో సీఎం జగన్‌మోహన్‌రెడ్డి మళ్లీ ముఖ్యమంత్రిగా కొనసాగుతారని తెలిపారు.

## చల్లబడిన వాతావరణం

**- అక్కడక్కడ చిరుజల్లులు**

దొరవారిసత్రం, జూలై 19 ప్రభాతవార్త

వేడి సెగలతో అల్లాడిన ప్రజలు ఒక్కసారిగా వాతావరణం చల్లబడటంతో సేదతీరారు. బుధవారం ఉదయం నుంచి వాతావరణం చల్లబడటంతో పాటు చిరుజల్లులు కురిశాయి. దొరవారిసత్రం మండల పరిధిలోని తీరప్రాంతాలైన కల్లూరు, శ్రీధనమల్లి, చందనముడి, మినమనముడి తదితర గ్రామాల్లో ఈదురుగాలులతో వర్షం కురిసింది. దీంతో రైతులు వ్యవసాయం పనుల కోసం ప్రణాళికలు సిద్ధం చేసుకుంటున్నారు. ఇప్పటికే మెట్ట ప్రాంత రైతులు కూడా పచ్చిరొట్ట వేయడానికి సిద్ధంగా ఉన్నట్లు వ్యవసాయాధికారులు చెప్పారు. మరోవైపు పంట ఈ-క్రాప్ వేగంగా గ్రామాల్లో అధికారులు చేస్తున్నారు.

## పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలి..ఎపిటిఎఫ్

తొట్టంబేడు, జూలై 19 ప్రభాతవార్త



ఆంధ్రప్రదేశ్ టీచర్స్ ఫెడరేషన్ తిరుపతి జిల్లా శాఖ ఆధ్వర్యంలో బుధవారం మండలంలోని వివిధ ఉన్నత పాఠశాలలో ఏపిటిఎఫ్ సభ్యత్వ నమోదు కార్యక్రమం జరిగింది. దాదాపు 80మంది ఉపాధ్యాయులు ఏపిటిఎఫ్ సభ్యత్వాన్ని స్వీకరించారు. కార్యక్రమంలో రాష్ట్ర టీచర్స్ ఫెడరేషన్ మాజీ ప్రధాన కార్యదర్శి పాండురంగ వరప్రసాద్, మరియు తిరుపతి జిల్లా అధ్యక్ష్య, ప్రధాన కార్యదర్శులు బి.మురళీకృష్ణ, బి.బాలసుబ్రమణ్యంలు పాల్గొన్నారు. మాజీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పాండురంగ వరప్రసాద్ మాట్లాడుతూ ప్రభుత్వం వెంటనే సిపిఎస్‌ను రద్దుచేసి ఓపిఎస్‌ను పునరుద్ధరించాలని 117జివోను రద్దుచేయాలని 2023 బదిలీల్లో వివిధ పాఠశాలలకు వెళ్ళినటువంటి ఉపాధ్యాయులకు క్యాడర్ స్ట్రెంచ్‌లోని సమస్యలు పరిష్కరించి వెంటనే వేతనాలు అందించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో తిరుపతి పట్టణశాఖ అధ్యక్షులు మదన్‌మోహన్, శ్రీకాళహస్తి పట్టణశాఖ కన్వీనర్ చంద్రశేఖర్, పెళ్ళకూరు మండలశాఖ సబ్‌కమిటీ సభ్యులు మురళీ తదితరులు పాల్గొన్నారు.

## వరిని నష్టపరుస్తున్న నల్లి

**తిరుపతి కలెక్టరేట్, జులై 19, ప్రభాతవార్త**



జిల్లాలో ఖరీఫ్‌కు ముందు సాగు చేసిన వరి పంటను నల్లి ఆశించి నష్టపరుస్తున్నట్లు గుర్తించడం జరిగిందని వ్యవసాయశాఖ ఎడిఎ మెరుగు భాస్కరయ్య అన్నారు. కంటికి కనపడని ఈ పురుగులు ఆకులకు ఇరువైపుల సన్నని గూళ్ళు చేసుకుని ఆకుల నుండి రసాన్ని పీల్చేస్తాయని తెలిపారు. దీంతో ఆకుల పై భాగాన తెలుపు లేద లేత పసుపు రంగు చారలు కన్పిస్తాయన్నారు. ఆకులలో పచ్చదనం పోవడం వలన పంట అంతా పాలిపోయినట్లు కన్పిస్తుందని చెప్పారు. దీని వలన పంట నష్టం భారీగా ఉంటుందని వర్షాభావ పరిస్థితులు, పొడి వాతావరణంలో ఈ పురుగుల ఉధృతి అధికంగా ఉంటుందన్నారు. ఈ పురుగు ఉనికిని గమనించిన వెంటనే డైకోఫాల్ (600 మి.లీ) లేదా ప్రొఫినోఫాస్ (400 మి.లీ) లేదా ఓబెరాన్ (200 మి.లీ) మందులలో ఒక దానిని ఎకరాకు 200 లీటర్ల నీటితో కలిపి ప్రస్పే చేయాలన్నారు. ప్రస్తుతం నెలకొన్న వర్షాభావ పరిస్థితులలో వరి సాగు చేసిన రైతులు ఈ పురుగును జాగ్రతగా నివారించుకోవాలన్నారు.

## మీకు ఏ కష్టం వచ్చినా నేనున్నా

.. ఆటో కార్మికులకు ఎంఎల్‌ఏ భరోసా

60 మందికి లైసెన్సులు

**శ్రీకాళహస్తి,జూలై 19 ప్రభాతవార్త**



నిరుపేద ఆటో డ్రైవర్లకు నిత్యం తాను అండగా ఉంటానని ఏ కష్టం వచ్చినా, ఏ ఇబ్బంది కల్గినా తన దృష్టికి తీసుకురావాలని పరిష్కరిస్తామని శాసనసభ్యుడు బియ్యపు మధుసూధనరెడ్డి అన్నారు. శ్రీకాళహస్తిలోని బియంఎస్‌ఆర్ ఆటో యూనియన్‌లోని 60మందికి బుధవారం పార్టీ కార్యాలయంలో లైసెన్సులు అందజేసారు. ఈ కార్యక్రమాలకు తిరుపతి పార్లమెంటు సభ్యులు మద్దెల గురుమూర్తి, నియోజకవర్గ పరిశీలకులు ఓడూరు గిరిధర్‌రెడ్డి హాజరయ్యారు.అర్హత ఉండి కూడా లైసెన్సుల్లేక పోలీసులచే ఇబ్బంది ఎదుర్కొంటున్న లారీ డ్రైవర్లకు ఎంఎల్‌ఏ సొంత సొమ్ములతో లైసెన్సులు తయారు చేసి అందజేసారు.ఈ సందర్భంగా ఆటో కార్మిక నాయకులు మాట్లాడుతూ ఎన్నో ప్రభుత్వాలు తమ సేవలను వినియోగించుకున్నారని ఏ నాయకుడూ తమకు అండగా నిలవలేదన్నారు.కానీ ఎంఎల్‌ఏ బియ్యపు మధుసూధనరెడ్డి తమ కష్టాల్లో నష్టాల్లో అండగా ఉంటున్నారని వివరించారు.కరోనా కాలంలో కూడా ఆటో కార్మికులను అన్ని విధాల ఆదుకున్నామని రాబోవు రోజుల్లో కూడా వారికి అండగా ఉంటామని మధుసూధనరెడ్డి వివరించారు.ఈకార్యక్రమాల్లో ఆటోయూనియన్ నాయకుడు సురేష్,ఆటో యూనియన్ నాయకులు ఖాదర్‌బాషా,జులేషా,కన్నయ్య, శ్రీనివాసులు,మోహన్,శ్రీనివాసరావు, ఫారూక్, శేఖర్, షాజహాన్, గోపి, వెంకటేష్, శంకర్‌రెడ్డి, చంద్ర తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ సంక్షేమ పథకాలు ప్రతి ఒక్కరికీ అందాలి

-బియ్యపుపవిత్రారెడ్డి

**తొట్టంబేడు, జూలై 19 ప్రభాతవార్త**



అర్హులైన వారందరికీ ప్రభుత్వ పథకాలు అందించేందుకే 'జగనన్న సురక్ష' కార్యక్రమంను రాష్ట్ర ముఖ్యమంత్రి ప్రవేశపెట్టారని ఎ ం ఎ ల్ ఏ బియ్యపుమధుసూధన్‌రెడ్డి తనయ బియ్యపుపవిత్రారెడ్డి అన్నారు. బుధవారం మండలంలోని గుండేలిగుంట సచివాలయ పరిధిలో నిర్వహించిన కార్యక్రమానికి ఆమె ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. కార్యక్రమానికి ముఖ్యఅతిధిగా సర్పంచ్ పుల్లారెడ్డి, వైకాపా సీనియర్ నాయకులు ఉన్నంవాసుదేవనాయుడులు విచ్చేశారు. ఈసందర్భంగా పవిత్రారెడ్డి మాట్లాడుతూ జగనన్న సురక్ష పథకం అనే కార్యక్రమం ద్వారా ప్రతి పేదవారు ఎలాంటి సమస్య ఉన్నా అధికారులు చుట్టు తిరగకుండా, అధికారులు నేరుగా ప్రజల వద్దకు వచ్చి వారికి కావాల్సిన సర్టిఫికెట్లను ఎలాంటి రుసుము లేకుండా ఉచితంగా ఇవ్వాలని సిఎం ఆదేశించారని ఇది ఎంతో గొప్ప కార్యక్రమం అని ఇంతవరకు రాష్ట్రంలో ఇలాంటి కార్యక్రమం ఏముఖ్యమంత్రి చేపట్టలేదన్నారు. అభివృద్ధి పనులు ఏం కావాలన్నా, ఏసమస్య ఉన్నా తమ దృష్టికి తెస్తే వెంటనే పరిష్కరిస్తామన్నారు. ఏళ్ళ తరబడి కనిపించని నాయకులు ఎన్నికలు దగ్గరపడే సరికి ఖర్జూరపండ్లు అమ్ముకునే వారిగా హైదరాబాదునుంచి వచ్చేశారని, ఎన్నికలకు ఏడాది ఉండనగా ప్రజలపైన కపటప్రేమ చూపుతున్నారన్నారు. తనతండ్రి ఎంఎల్‌ఏ అయినప్పటికీ ప్రజలకు సేవలందించేందుకు కార్యాలయంలో నిరంతరం అందుబాటులోఉంటున్నారని తెలిపారు. అనంతరం అర్హులైన వారికి అవసరమైన సర్టిఫికెట్లు, రేషన్‌కార్డులు, ఆధార్‌కార్డులు అందించారు. కార్యక్రమంలో ఎంపిడిఓ సురేష్‌బాబు, తహశీల్దార్ సుధీర్‌రెడ్డి, ఇఓపిఆర్‌డి తరుణాక్షరెడ్డి, సీనియర్ పంచాయతీ కార్యదర్శి కందుకూరి.ఆనందబాబు తదితరులు పాల్గొన్నారు.

## ఎంఈవో కార్యాలయానికి చేరుకున్న సెమిస్టర్ పాఠ్యపుస్తకాలు

**తొట్టంబేడు, జూలై 19 ప్రభాతవార్త**



మండల విద్యాశాఖ కార్యాలయానికి రెండో సెమిస్టర్ పాఠ్యపుస్తకాలు బుధవారం చేరుకున్నాయి. ఇప్పటికే మొదటి సెమిస్టర్‌పాఠ్యపుస్తకాలు విద్యార్థులకు పంపిణీచేయగా, బుధవారం రెండోసెమిస్టర్ పుస్తకాలు మండల కేంద్రానికి చేరుకున్నాయి. వీటిలో తొట్టంబేడు మండలానికి 10,600 పాఠ్యపుస్తకాలు చేరాయని ఎంఈవో సిహెచ్‌ఎం భారతీ తెలిపారు.సంబంధిత పాఠశాలలకు నేటి నుంచి పంపిణీచేయనున్నట్లు తెలిపారు. కాగా శ్రీకాళహస్తి ఎంఈవో కార్యాలయానికి 27,607వేల పాఠ్యపుస్తకాలు చేరినట్లు విద్యాశాఖాధికారిణి ఆర్.భువనేశ్వరి తెలిపారు. వీటిని సంబంధిత పాఠశాలలకు పంపిణీచేయనున్నామన్నారు. ఈపుస్తకాలతో పూర్తిస్థాయిలో విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు పంపిణీ చేశామన్నారు. అంతేకాకుండా జగనన్న కిట్లు, విద్యార్థులకు సమవస్త్రాలు అన్ని పూర్తిస్థాయిలో విద్యార్థులకు అందించామన్నారు.

## బూరగమాను కండ్రిగలో జగనన్న సురక్ష

**శ్రీకాళహస్తిరూరల్, జూలై 19 ప్రభాతవార్త**



శ్రీకాళహస్తి మండలం తిరుమంజనం వారి కండ్రిగలో బుధవారం జగనన్న సురక్ష కార్యక్రమాలను బిసి నాయకులు బాలాజి ప్రసాద్‌రెడ్డి సారథ్యంలో నిర్వహించారు.ఈ సందర్భంగా వక్తలుమాట్లాడుతూ మండలంలో నిర్వహిస్తున్న జగనన్న సురక్ష కార్యక్రమాలకు జనం నుంచి విశేష స్పందన వస్తుందన్నారు.గతంలో ఏ ప్రభుత్వం, ఏ నాయకుడు చేపట్టని రీతిలో నిర్వహిస్తున్నామన్నారు. నిరుపేదల పక్షపాతి అయిన ప్రభుత్వం వారి సాధక బాధకాలను గుర్తించి ఈ పథకాన్ని రూపొందించిందన్నారు. దరఖాస్తు దారులకు ఇంటి వద్దకే ప్రభుత్వాధికారులు సర్టిఫికేట్లు అందించే ప్రక్రియను అమలు చేస్తుందన్నారు. టిఎంవి కండ్రిగలో 481 మంది 11రకాల ధృవీకరణ పత్రాలను కోరగా అందించామన్నారు.అలాగే 18మందికి ఆధార్ సేవలు ఉచితంగా అందించామన్నారు.ఈ కార్యక్రమాలకు గ్రామ స్పెషల్ ఆఫీసర్ ఎంపిడిఓ రఫీఖాన్,చుక్కల నిడిగల్లు ఉప సర్పంచ్ ఎల్లయ్య, కన్వీనర్ ప్రవీణ్,ప ంచాయతీకార్యదర్శి హేమశ్రీ,విఆర్‌ఓ వెంకటాచలపతి తదితరులు పాల్గొన్నారు.

## శాంతియుతంగా నిరసనలు తెలిపేందుకు హక్కులేదా?

-తెలుగుమహిళలు

**శ్రీకాళహస్తి, జూలై 19 ప్రభాతవార్త**

రాష్ట్ర తెలుగుమహిళా అధ్యక్షు రాలు, మాజీ శాసనసభ్యురాలు వంగలపూడి అనితపై వైసిపి నాయకులు



సోషల్‌మీడియాలో అనుచిత వ్యాఖ్యలు చేయడాన్ని మరియు రాష్ట్రంలో మహిళలపై జరుగుతున్న దాడులకు తెలుగుదేశంపార్టీ ఆదేశాల ప్రకారం శ్రీకాళహస్తి నియోజకవర్గ తెలుగుదేశంపార్టీ ఇన్‌ఛార్జి బొజ్జలసుధీర్‌రెడ్డి ఆదేశాల మేరకు శాంతియుతంగా స్థానిక పెండ్లిమండపం వద్ద నిరసన కార్యక్రమం నిర్వహించడానికి వెళ్ళగా వారిని పోలీసులు అడ్డుకుని అరెస్టుచేశారు. అరెస్టు అయిన వారిలో తిరుపతి పార్లమెంటు తెలుగుమహిళా అధ్యక్షురాలు చక్రాల.ఉష, నియోజకవర్గ అధ్యక్షురాలు కృష్ణవేణి, పట్టణ అధ్యక్షురాలు సుమతి, దుర్గమ్మ, శ్రీలక్ష్మి, కుమారి, సుజాత, సరోజనమ్మ, అనిత, సుభాషిణి తదితరులు ఉన్నారు. తెలుగుమహిళలను అరెస్టుచేసిన విషయం తెలుసుకున్న రాష్ట్ర కార్యదర్శులు రెడ్డివారిగురవారెడ్డి, గుమ్మడిపూడి దశరదాచారి, మాజీ మున్సిపల్‌వైస్ ఛైర్మన్ మిన్నల్‌రవి, మాజీ కౌన్సిలర్ బషీర్ మరియు నాయకులు సొంతపూచీకత్తుపై విడుదలచేయించారు.

## విద్యార్థుల భవిష్యత్ ఉపాధ్యాయుల చేతుల్లోనే..!

వెదురుకుప్పం ఎంఈఓ దామోదరం

**రామచంద్రాపురం, జూఐ 19 ప్రభాతవార్త:**



విద్యార్థుల భవిష్యత్ ఉపాధ్యాయుల చేతుల్లోనే వుందని వెదురుకుప్పం ఎంఈఓ మాదాసు దామోదరం అన్నారు. బుధవారం కుప్పం బాదూరు ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యా యు దుగా పనిచేస్తూ పదోన్నతిపై వెళ్ళిన దామోదరం, బదిలీపై వెళ్ళిన పూర్ణచంద్రలను జిల్లా అగ్రికల్చర్ అడ్వైజరీ కమిటీ ఛైర్మన్ రఘునాధరెడ్డి ఆధ్వర్యంలో విద్యార్థులు ఘనంగా సన్మానించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలోనూ కార్పొరేట్ విద్యను అందిస్తున్నారని అన్నారు. ప్రభుత్వం విద్యార్థులకు కావలసిన వనరులను పూర్తి స్థాయిలో సమకూర్చి విద్యాభివృద్ధికి కృషి చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో రాయలచెరువు సర్పంచ్ మురగయ్య, టిడిపి మండల అధ్యక్షుడు తిరుమల రెడ్డి, ఎస్ఎంసి చైర్మన్ సురేష్ రెడ్డి, యుటిఎఫ్ జిల్లా అధ్యక్షుడు దండు రామచంద్రయ్య, హెచ్ఎం సుజన కుమారి, తదితరులు పాల్గొన్నారు.

## వరుస చోరీల దొంగ అరెస్ట్

రెండు బైక్‌లు, 8 గ్రాములు బంగారు స్వాధీనం , సిఐ రాజశేఖర్

**చంద్రగిరి, జూలై 19 ప్రభాతవార్త:**



వరుస చోరీలకు పాల్పడుతున్న దొంగను అరెస్ట్ చేసినట్లు సిఐ రాజశేఖర్ తెలిపారు. స్థానిక పోలీస్ స్టేషన్‌లో బుధవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ పెనుమూరుకు చెందిన వెంకటేష్ తన చిన్నతనం నుండి చోరీలకు పాల్పడుతూ జువైనల్ హోమ్ వెళ్ళి వచ్చినప్పటికీ ఎటువంటి మార్పు రాలేదన్నారు. ఆలయాలలో చోరీలకు పాల్పడటం, మహిళల మెడలో చైన్‌లను లాక్కెళ్ళడం, ఇంటి ముందు పార్క్ చేసిన వాహనాలను చోరీ చేయడం వంటి దొంగతనాలకు పాల్పడినట్లు తెలిపారు. నిందితుడి విచారణలో వరుస చోరీలలో దోచుకున్న రూ.55 వేలు నగదు, 2 ద్విచక్ర వాహనాలు, 8 గ్రాముల బంగారాన్ని స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. పరారీలో వున్న మరో నిందితుడి కోసం గాలిస్తున్నట్లు తెలిపారు. నిందితుడిని రిమాండ్ తరలించారు. ఈ సమావేశంలో ఎస్ఐ వంశీధర్, సిబ్బంది పాల్గొన్నారు.

## ఉపాధి హామీ పనుల తనిఖీ

**పుత్తూరురూరల్, జూలై 19 ప్రభాతవార్త:**



పుత్తూరు మండలం తడుకు పంచాయతీలో జరుగుతున్న ఉపాధిహామీ పనులను బుధవారం ఉపాధిహామీ అంబుడ్స్ మెన్ రాసరాయ నాయుడు తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఉపాధి కూలీలతో ఆయన మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. రోజువారి కూలీ రూ.272 పడేలా కూలీల వద్ద కొలతలు ఇచ్చి పనులు చేయించాలని, ఉపాధి సిబ్బందికి సూచించారు. సెప్టెంబరు నాటికి వంద రోజుల్లో పని దినాలు పూర్తి చేయించాలని తెలిపారు. అలాగే కూలీలకు పనుల వద్ద నీరు నీడ ఉండేలా చూడాలన్నారు. కార్యక్రమంలో ఏపీడీ సరిత, ఏపీవో భార్గవి, టెక్నికల్ అసిస్టెంట్లు, ఫీల్డ్ అసిస్టెంట్లు తదితరులు పాల్గొన్నారు.

## స్విమ్స్‌లో డయాలసీస్ పేషంట్లకు మందుల విరాళం

**తిరుపతి టౌన్, జులై 19, ప్రభాతవార్త**



శ్రీ వెంకటేశ్వర వైద్య విజ్ఞాన సంస్థలో నెఫ్రో ప్లస్ విభాగంలో డయాలసిస్ చేసుకొంటున్న పేషంట్లకు శ్రీ వెంకటేశ్వర ఎపి స్టేట్ కిడ్నీ పేషెంట్స్ వెల్ఫేర్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు కె. వెంకటరామయ్య ఎపి స్టేట్ కిడ్నీ పేషెంట్స్ వెల్ఫేర్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు వెంకటరామయ్య బుధవారం సాయంత్రం 20,000 రూపాయిలు విలువ గల మందులను విరాళంగా అందించారు. స్విమ్స్ సంచాలకులు, ఉపకులపతి సదాభార్గవి ద్వారా ఈ విరాళం అందించారు. ఈ సందర్భంగా సదాభార్గవి మాట్లాడుతూ ఎపిస్టేట్ కిడ్నీ పేషంట్ వెల్ఫేర్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు వెంకటరామయ్య, ఎపిఎస్‌పిడిసిఎల్ ఈఈ మురళీధర్ రావు (కర్నూల్), వి. రెడ్డప్ప (టిటిడి ఉద్యోగి), టి. మునస్వామి (రిటైర్డ్ ఎస్వీ యూనివర్సిటీ) కలసి 11 మంది డయాలసిస్ రోగులకు నెలకు సరిపడే మందులను అందజేసినందుకు అభినందనలు తెలియజేసారు. స్విమ్స్‌లో డయాలసిస్ చేసుకుంటున్న పేషెంట్లకు టిటిడి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ప్రాణ దానం ట్రస్ట్ కండిషనల్ డొనేషన్స్ ద్వారా మందులను ఉచితంగా ఇవ్వడానికి చర్యలు తీసుకుంటున్నామని తెలియజేసారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ శివకుమార్, డాక్టర్ కోటిరెడ్డి, డయాలసిస్ మెడికల్ ఆఫీసర్, డా. ఆర్‌డి నాగరాజు, అసిస్టెంట్ డైరెక్టర్ నర్సింగ్ ప్రభావతి, నెఫ్రోప్లస్ అసిస్టెంట్ డైరెక్టర్ భాగ్య శ్రీ, తదితర వైద్యులు పాల్గొన్నారు.

## ధరల నియంత్రణకు కందిపప్పు విక్రయ కేంద్రాలు

**నగరి, జూలై 19 ప్రభాతవార్త:**

ధరల నియంత్రణకు ప్రభుత్వం తక్కువ కందిపప్పు విక్రయించే ఐదు కేంద్రాలను ఏర్పాటు చేసిందని తహసీల్దార్ చంద్రశేఖర్‌రెడ్డి అన్నారు. బుధవారం పౌర సరఫరాల శాఖ ఆదేశాల మేరకు పళ్లిపట్టు రోడ్డులో ఐదు కంది పప్పు విక్రయ కేంద్రాలను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కంది పప్పు విక్రయ కేంద్రాల్లో రూ.140కే ప్రభుత్వం ఏర్పాటు చేసిన కేంద్రంలో లభిస్తుందన్నారు. త్వరలో ధరల నియంత్రణ జరుగుతుందని అప్పటి వరకు తక్కువ ధరకు అందించే విక్రయ కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో మర్చంట్స్ అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు.

## సంక్షేమ ఫలాలను పేదలకు అందించటమే లక్ష్యం

**శ్రీకాళహస్తి,జూలై 19 ప్రభాతవార్త**



ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ ఫలాలను ప్రతి ఒక్కరికి అందించటమే లక్ష్యంగా అధికార యంత్రాంగం పని చేస్తుందని శ్రీకాళహస్తీశ్వరా లయ ధర్మకర్తల మండలి చైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు అన్నారు. బుధవారం 12,15 వార్డు సచివాలయ పరిధిలోని ప్రజలకు అవసరమైన 11 రకాల సర్టిఫికేట్లను పంపిణి కార్యక్రమాలను ఏర్పాటు చేసారు.ఈ సందర్భంగా శ్రీనివాసులు మాట్లాడుతూ గతంలో ఏ ప్రభుత్వం పేదలు కోరిన సర్టిఫికేట్లను ఇంటివద్దనే అందించే మహోన్నత పథకాన్ని ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి రూపొందించారని ఇది ఆచరణకు నెల రోజుల వ్యవధి తీసుకున్నారని వివరించారు. గతంలో ఏ సర్టిఫికేట్ కావాలన్నా అధికారుల చుట్టు ప్రదక్షిణలు చేయాల్సి వచ్చేదని కానీ నేడు ఇళ్ళ వద్దకే సర్టిఫికేట్లను అందించే మహోన్నత కార్యక్రమం 'జగనన్న సురక్ష' అని వివరించారు. ఈ కార్యక్రమాల్లో ఇన్‌చార్జి కమిషనర్ ఉమామహేశ్వరరావు,వైసిపి నాయకులు కోళ్ళూరు హరినాయుడు,మొగరాల గణేష్,మల్లికార్జున్ సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## చదువుల బాధ్యత తీసుకుంటాం:

**ఏర్పేడు,(శ్రీకాళహస్తిరూరల్) జూలై 19 ప్రభాతవార్త**



ఏర్పేడు మండలం అంజిమేడు గ్రామానికి చెందిన తాతే కాల్వ ప్రతాప్‌రెడ్డి ఇద్దరు పిల్లల చదువుల భారాన్ని,భాధ్యతను తాము తీసుకుంటామని జనసేన నియోజకవర్గ ఇన్‌చార్జి వినూత కోట అన్నారు. బుధవారం ఆమె అంజిమేడు గ్రామంలోని ప్రతాప్‌రెడ్డి కుటుంబాన్ని పరామర్శించారు. ప్రతాప్‌రెడ్డి ఇటీవల పాముకాటుకు గురై మృతి చెందారు. కుటుంబాన్ని పోషించుకుంటూ జీవనం గడుపు తున్న ప్రతాప్‌రెడ్డి మృతి ఆ కుటుంబానికి తీరని లోటు అన్నారు. ఆ కుటుంబ సభ్యులను వినూత పరామర్శించారు. మేమున్నామని భరోసా ఇచ్చారు. ప్రతాప్‌రెడ్డి ఇద్దరు బిడ్డల చదువు భారాన్ని తామే భరిస్తామని కుటుంబాన్ని ఓదార్చారు.

# తిరుపతి డివిజన్

## పీడీఎస్‌యూ రాష్ట్ర రాజకీయ తరగతులను జయప్రదం చేయండి

రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు భూషణం, కె. భాస్కర్

**తిరుపతి విద్య, జులై 19, ప్రభాతవార్త**

ఆగస్టు 16,17,18వ తేదీలలో తిరుపతి నగరంలో జరుగు రాష్ట్ర విద్యా వైజ్ఞానిక రాజకీయ తరగతులను విజయవంతం చేయాలని పీడీఎస్‌యూ రాష్ట్ర అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు భూషణం, కె. భాస్కర్ పిలుపునిచ్చారు. బుధవారం తిరుపతి నగరంలో నారాయణపురంలో ఐఎఫ్‌టియూ జిల్లా కార్యాలయంలో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి జిల్లా ప్రధాన కార్యదర్శి ఆదిశేషులు అధ్యక్షత వహించగా ముఖ్య వక్తలుగా విచ్చేసిన రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు భూషణం, కె. భాస్కర్ మాట్లాడుతూ పీడీఎస్‌యూనిర్మాణ కామ్రేడ్ జార్జి రెడ్డి జన్మించిన చిత్తూరు జిల్లా కేంద్రంలో మోడీ ప్రభుత్వం విద్యా వ్యవస్థను నిర్వీర్యం చేయడానికి జాతీయ విద్యా విధానాన్ని ప్రవేశపెట్టిందని, ఈ విద్యా విధానం ద్వారా విద్య ప్రైవేటీకరణ చేస్తూ విద్య వ్యవస్థను నాశనం చేయడానికి పూనుకున్నాడని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఈ విద్యా విధానాన్ని అమలు చేస్తూ 3,4,5 తరగతులను విలీనం చేయడం ద్వారా 4200 ప్రాథమిక పాఠశాలలో మూసివేశారని అన్నారు. రాష్ట్రంలో ఏకోపాధ్యాయ ఉన్న పాఠశాలలు 9602 ఉన్నాయని అన్నారు. ఉపాధ్యాయులు హేతుబద్ధీకరణ చేయడం ద్వారా రాష్ట్ర వ్యాప్తంగా 6.41 లక్షల మంది విద్యార్థులు ప్రైవేట్ విద్యా సంస్థల్లోనూ బాలకార్మికులు గాను మిగిలిపోయారని అన్నారు. జూని యర్ కళాశాల విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు ఇవ్వాలని, మధ్యాహ్నం భోజనం పథకం అమలు చేయాలని డిమాండ్ చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో పిడిఎస్‌యూ జిల్లా నాయకులు ధనశేఖర్, మహేష్, వినీత, అశోక్, రాజేష్ మొదలైన వారు పాల్గొన్నారు.

## వృద్ధుడు ఆత్మహత్య

**రేణిగుంట, జూలై 19 ప్రభాతవార్త:**

రేణిగుంట మండలం ఆంజనేయపురం సమీపంలోని పెట్రోల్ బంకు వద్ద ఓ చెట్టుకు సుమారు 60 సంవత్సరాల వృద్ధుడు ఉరి వేసుకుని ఆత్మహత్యకు పాల్పడిన సంఘటన బుధవారం వేకువ జామున చోటు చేసుకుంది. ప్రత్యక్ష సాక్షుల కథనం మేరకు సుమారు 60 సంవత్సరాల గుర్తు తెలియని వృద్ధుడు తాను కట్టుకున్న పంచతో ఆంజనేయపురం పెట్రోల్ బంకు సమీపంలోని ఓ చెట్టుకు ఉరి వేసుకుని వేలాడుతూ నిర్జీవంగా కనిపించాడు. పోలీసులకు సమాచారం ఇవ్వడంతో మృతదేహాన్ని స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. మృతుని వద్ద ఎలాంటి ఆధారాలు లభించలేదు.

## ప్రభుత్వ పథకాలను అర్హులైన వారికి అందజేయండి

యంపిపి దీపాజలంధర్‌రాజు

**నింద్ర,జూలై 19 ప్రభాతవార్త :**



రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రవేశపెట్టి సంక్షేమ పథకాలను అధికారులు,ప్రజాప్రతి నిధులు అర్హులైన వారికి అందజేయాలని నింద్ర యంపిపి దీపా జలంధర్‌రాజు తెలిపారు.బుదవారం మండల కేంద్రంలోని యంపిడిఓ కార్యాలయంలో మండల సర్వసభ్య సమావేశం యంపిపి దీపాజలంధర్ రాజు అధ్యక్షతన జరిగింది.ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకాలు కులం,మతాలకు,పార్టీలకు అతీతంగా అర్హులైన వారికి అందజేయడమే లక్ష్యంగా అధికారులు పనిచేయాలని అన్నారు. కార్యక్రమంలో యంపిడిఓ అరుణ, తహశీల్దారు అమరేంద్రబాబు,వ్యవసాయాధికారి తులసిరామ్,విద్యాశాఖాధికారి శ్రీధర్‌రాజు,సిడిపిఓ కృష్ణవేణి,ఎపియం చంద్రకళ,ఎపిఓ ఇందుమతి,కో ఆప్షన్ మెంబరు అనిల్,యంపిటిసిలు శుభరాము,విజేష్,సర్పంచ్‌లు సుబ్రమణ్యంరాజు,పంచాయితీ కార్యదర్శిలు తదితరులు పాల్గొన్నారు.

## 'భవిష్యత్తుకు భరోసా' బస్సు యాత్ర విజయవంతం

-మా హామీలకు జనం నీరాజనాలు పలుకుతున్నారు

-టిడిపి తిరుపతి పార్లమెంట్ అధ్యక్షుడు జి.నరసింహయాదవ్

**తిరుపతి ప్రెస్‌క్లబ్,జూలై 19 ప్రభాతవార్త:**



టిడిపి వ్యవస్థాపకుడు,మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ నందమూరి తారకరామారావు జయంతి నాడు మొదలైన తెలుగుదేశం పార్టీ అధినేత నారా చంద్రబాబునాయుడు ఎంతో ప్రతిష్టాత్మకంగా రాష్ట్ర వ్యాప్తంగా చేపట్టిన 'భవిష్యత్తుకు భరోసా' బస్సు యాత్ర చిత్తూరు జిల్లాలో విజయవంతంగా సాగిందని ఆ పార్టీ తిరుపతి పార్లమెంట్ అధ్యక్షుడు జి.నరసింహయాదవ్ ఆనందం వ్యక్తంచేశారు.బుధవారం స్థానిక ప్రెస్‌క్లబ్‌లో ఆయన తిరుపతి పార్లమెంట్ బిసి సెల్ అధ్యక్షుడు రుద్రకోటి సదాశివం,సీనియర్ నాయకుడు వేణుగోపాల్ నాయుడులతో కలిసి మాట్లాడుతూ రాష్ట్రంలో 5 బస్సులతో మొదలైన ఈ భరోసా యాత్ర రాష్ట్ర వ్యాప్తంగా 125 నియోజకవర్గాలలో పర్యటించి,ఆయా నియోజకవర్గాలలోని టిడిపి నేతలు ప్రజల సమస్యలను అడిగి తెలుసుకోవడం జరిగిందన్నారు.ప్రస్తుత పాలక ప్రభుత్వం యొక్క అరాచకాలను,దోపిడీల గురించి,జరిగిన అన్యాయాల గురించి ప్రజలు తమ వద్దకొచ్చి వారి గోడు వెల్లబోసుకున్నారని తెలిపారు.మహిళా శక్తి పేరుతో మహిళలకు జిల్లా పరిధిలో ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణ సౌకర్యం,18 ఏళ్ల యువతుల నుండి 59 ఏళ్ల మహిళల వరకు నెలకు 1500 వారి ఖాతాల్లో జమ చేయడం,ఏడాదికి 3 గ్యాస్ సిలిండర్లు,అమ్మకు వందనం పథకం కింద 15 వేలు తల్లి ఖాతాలో వేయడం,అలాగే రైతులకు ఏడాదికి 20 వేలు,నిరుద్యోగులకు నెలకు 3 వేల రూ॥లు ఇలా ఎన్నో పథకాలు తాము అధికారంలోకి రాగానే అమలు చేస్తామని ప్రజలకు చెప్పడం జరిగిందన్నారు.

## రాష్ట్రంలో బలమైన రాజకీయ శక్తిగా జనసేన!..

-చిత్తూరు జిల్లా ఇన్‌ఛార్జ్‌డా॥పసుపులేటి హరిప్రసాద్

**తిరుపతి ప్రెస్‌క్లబ్,జూలై 19 ప్రభాతవార్త:**



రాష్ట్ర రాజకీయాల్లో ఒక బలమైన శక్తిగా జనసేన పార్టీ ఎదుగుతోందని ఆ పార్టీ పిఏసి సభ్యుడు,ఉమ్మడి చిత్తూరు జిల్లా ఇన్‌ఛార్జ్ డా॥పసుపులేటి హరిప్రసాద్ అన్నారు.బుధవారం ఆయన తన కార్యాలయంలో మీడియాతో మాట్లాడుతూ నిన్నటి రోజు మంగళవారం ఢిల్లీలో జరిగిన ఎన్డీఏ సమావేశం అనంతరం అక్కడి మీడియాతో మా అధినేత పవన్‌కళ్యాణ్ మాట్లాడుతూ రాష్ట్ర రాజకీయాల్లో పెను మార్పులు రాబోతున్నాయని అన్నారు.నైతిక విలువలు కలిగి,రాష్ట్ర అభివృద్ధి,భవిష్యత్తు కోసం పవన్ భావజాలానికి ఆకర్షితులైన ఇతర పార్టీ నాయకులు,కార్యకర్తలు జనసేన పార్టీలో చేరడానికి ఉత్సాహం చూపుతుండటం శుభ పరిణామమన్నారు.వారాహి యాత్ర పూర్తయ్యాక రాష్ట్ర రాజకీయాల్లో ఊహించని సంచలనాలు చోటు చేసుకుంటాయని ఆయన జోస్యం చెప్పారు.ఉన్డీఏలో సైతం పవన్ ఒక కీలక నేతగా వ్యవహరించడం పట్ల ఆయన తన హర్షం వ్యక్తంచేశారు. కావున ఈ విషయాన్ని గుర్తించి జిల్లాలోని జనసైనికులు,వీరమహిళలు క్షేత్ర స్థాయిలో పార్టీ బలోపేతానికి కృషి చేయాలని పిలుపునిచ్చారు.కుల మత ప్రాంత రాజకీయాలకు వ్యతిరేకంగా ఒక కొత్త శకానికి పవన్‌కళ్యాణ్ నాంది పలకబోతున్నారని అన్నారు.

## టిడిపి వీరాభిమాని మృతి పట్ల పులివర్తి సుధారెడ్డి విచారం

బాధిత కుటుంబానికి రూ.10 వేలు ఆర్థిక సాయం

**చంద్రగిరి, జూలై 19 ప్రభాతవార్త:**



తెలుగుదేశం పార్టీ వీరాభిమాని పూడి శ్రీనివాసులు మృతి పట్ల టిడిపి నాయకురాలు పులివర్తి సుధారెడ్డి విచారం వ్యక్తం చేశారు. తొండవాడకు చెందిన శ్రీనివాసులు ఆకస్మిక మృతి సమాచారం అందుకున్న ఆమె ఇక్కడికి చేరుకుని మృతుడి భౌతికకాయంపై పూలమాలవేసి నివాళులర్పించారు. ఆపై మృతుడి కుటుంబ సభ్యులను పరామర్శించారు. బాధిత కుటుంబ సభ్యులకు రూ.10 వేలు ఆర్థిక సాయం అందించి వారిలో ఆత్మస్థైర్యం నింపారు. ఆమె వెంట టిడిపి నాయకులు హాజరయ్యారు.

## తాగునీటి సమస్యకు చెక్

**నగరి, జూలై 19 ప్రభాతవార్త:**

మున్సిపల్ పరిధి రామ్‌నగర్ బీసీలో తాగునీటి సమస్యకు చెక్ పడింది. మంత్రి రోజా ఈ ప్రాంతంలో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించిన సమయంలో స్థానికులు తాగునీటి సమస్యను ఆమె దృష్టికి తెచ్చారు. వెంటనే స్పందించిన ఆమె తాగునీటి సరఫరాకు చర్యలు తీసుకోవాలంటూ అధికారులకు ఆదేశాలు ఇచ్చారు. కొత్త పైపులు ఏర్పాటు చేయాలని అధికారులు మంత్రికి తెలపడంతో గడప గడపకు మన ప్రభుత్వం నిధులు రూ.1.55 లక్షలు మంజూరు చేయించారు. దీంతో బుధవారం పైపులైన్ ఏర్పాటు పనులు వేగంగా జరిగింది. పనులను మున్సిపల్ కమిషనర్ వెంకట్రామిరెడ్డి, డీఈ నరేష్, ఏఈలు పరిశీలించారు.

## మీ సమస్య పరిష్కారమే లక్ష్యం: ఎంఎల్‌ఏ బియ్యపు మధుసూధనరెడ్డి

**శ్రీకాళహస్తిరూరల్, జూలై 19 ప్రభాతవార్త**

శ్రీకాళహస్తి నియోజకవర్గ సమస్యల పరిష్కారమే లక్ష్యంగా 24 గంటలూ మీ సేవలో అందుబాటులో ఉంటున్నానని ఎవరికి ఏ సమస్య వచ్చినా ఏ సమయంలో అయినా తనకు ఫోన్ చేయవచ్చునని శాసనసభ్యుడు బియ్యపు మధుసూధనరెడ్డి పిలుపు నిచ్చారు. బుధవారం ఆయన ఏర్పేడు మండలం రాజుల పాలెం సచివాలయం పరిధిలోని మల్లంపల్లి,అముదూరు,దళిత, గిరిజన గ్రామంలో 'గడప గడపకు మా ప్రభుత్వం' కార్యక్రమాలను నిర్వహించారు. ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి ప్రతిష్టాత్మకంగా నిరుపేదల సంక్షేమానికి చేపట్టిన పథకాల ఫలాలు అందించాల్సిన బాధ్యత అధికారులదే అని శాసనసభ్యుడు బియ్యపు మధుసూధనరెడ్డి అన్నారు.బుధవారం మండలంలోని రాజుల పాళెం సచివాలయ పరిధిలో ఆయన ఇంటింటికి వెళ్ళి ప్రభుత్వ పథకాల తీరును అడిగి



తెలుసుకున్నారు.అంతేకాక ప్రతి గడపకు వెళ్ళి జగనన్న మీ కోసం రూపొందించిన పథకాల ఫలాలు అందుతున్నాయా? అని అడిగి తెలుసుకున్నారు.భారత దేశ చరిత్రలో ఇప్పటి వరకు ఏ ముఖ్యమంత్రి చేపట్టని రీతిలో ఆంధ్ర ప్రదేశ్ ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి చేపడుతున్న సంక్షేమ పథకాలతో ప్రతి ఇంటికి రూ.5నుంచి పది లక్షలు లబ్ధి పొందుతున్నారని శాసనసభ్యుడు బియ్యపు మధుసూధనరెడ్డి అన్నారు.ఈనేపథ్యంలో ఈ నెల 21న వెంకటగిరి నియోజకవర్గ కేంద్రానికి వస్తున్న ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి బహిరంగ సభను విజయవంతం చేయాలని పిలుపు నిచ్చారు. కార్యక్రమాలను సర్పంచ్ పెరుమాళ్,మాజీ సర్పంచ్ గోవిందరెడ్డి, మండల ఇన్‌చార్జి గున్నేరి కిషోర్‌రెడ్డి మండలాధ్యక్షులు గీతల సారథ్యంల భారీ ఎత్తున స్వాగతం ఏర్పాటు చేసారు.పూల వర్షం కురిపించారు.క్రేన్‌లు ఏర్పాటు చేసి పూల మాలలను వేసారు.కార్యక్రమాలల్లో గిరియాదవ్,రామచంద్రరెడ్డి, ఢిల్లి,చక్రపాణి ఇతర వైకాపా నాయకులు, మండలాధికారులు, సచివాలయం సిబ్బంది,వాలంటీర్లు పాల్గొన్నారు.

## రోజా... నోరు అదుపులో ఉంచుకో!

-జనసేన తిరుపతి నియోజకవర్గ ఇన్‌ఛార్జ్ కిరణ్‌రాయల్



తిరుపతి ప్రెస్‌క్లబ్,జూలై 19 ప్రభాతవార్త: నిద్ర లేస్తే జనసేన అధినేత పవన్‌కళ్యాణ్‌ను విమర్శించడానికి ఏమీ లేక ఎంత సేపూ ప్యాకేజీ స్టార్ అంటూ ఎగతాళి చేయడమే పనిగా పెట్టుకున్న రాష్ట్ర పర్యాటక శాఖా మంత్రి ఆర్‌కె.రోజా నోరు అదుపులో పెట్టుకోవాలని,లేని పక్షంలో ఆమె తాత ముత్తాతల జాతకాలు సైతం ప్రజల ముందు ఉంచుతామని ఆ పార్టీ తిరుపతి నియోజకవర్గ ఇన్‌ఛార్జ్ కిరణ్‌రాయల్,రాష్ట్ర మహిళా కార్యదర్శి ఆకేపాటి సుభాషిణి సూచించారు.బుధవారం సాయంత్రం స్థానిక ప్రెస్‌క్లబ్‌లో వారు మాట్లాడుతూ గత కొంత కాలంగా తమ అధినేతపై అవాకులు చవాకులు పేలుతున్న రోజాను ఎన్నిసార్లు హెచ్చరించినా సిగ్గు లేకుండా అదే తప్పు చేస్తోంది. పలుమార్లు పవన్ ప్యాకేజీ స్టారని విమర్శించే ఈ రోజా,మొదటి సారి ఎమ్మెల్యే అయినప్పుడు అప్పుల ఊబిలో ఉంటూ ఇల్లు గడవడం కోసం టివిలో జబర్దస్త్ షోలో జడ్జిగా వ్యవహరించేది.అలాంటి రోజా నేడు వైసిపిలో మంత్రిగా ఉంటూ బెంగళూరు,చెన్నై తదితర నగరాల్లో భవనాలు నిర్మించుకుని, కోట్లాది రూ॥ల ఖరీదైన కార్లలో తిరుగుతోంది.జగన్ దగ్గర ఎంత ప్యాకేజీ తీసుకుని ఈ స్థాయికి వచ్చావో చెప్పాలని డిమాండ్ చేశారు. రాష్ట్రానికి రాజధాని లేదు మహా ప్రభో అంటుంటే..ఐపిఎల్ నిర్వహించడం అవసరమా? ఐపిఎల్‌కు బదులు ఆర్‌పిఎల్(రోజా ప్రీమియర్‌లీగ్) అని పెట్టుకో.ప్లేయర్లు కావాల్సి వస్తే మా జనసైనికు లను పంపుతామంటూ చురకలం టించారు. రోజా..నీకు మా వారాహి ముందుకురా.దమ్ము ధైర్యం గురించి తేల్చుకుందామని సవాల్ విసిరారు. ఈ సమావేశంలో జిల్లా కార్యదర్శి హేమకుమార్, జనసైనికులు కొండా రాజమోహన్, దుర్గ, చందన తదితరులు పాల్గొన్నారు.

## నలుగురు అంతరాష్ట్ర ఎర్రచందన స్మగ్లర్లు అరెస్టు

### సుమారు 41 లక్షల రూపాయిలు విలువగల 42 ఎర్రచందనం దుంగలు, ఒక ఈచర్ ట్రక్ స్వాధీనం



ఎర్రచందనం స్వాధీనం చేసుకుని నిందితులను అరెస్టు చేసి చూపుతున్న పోలీసులు

తిరుపతి క్రైం, జులై 19 ప్రభాతవార్త : తిరుపతి జిల్లా ఎస్పి పి.పరమేశ్వరరెడ్డి ఆదేశాల మేరకు చంద్రగిరి సబ్ డివిజన్ డిఎస్పి యశ్వంత్ సూచన లకు అనుగుణంగా భాకరాపేట సిఐ తులసీరామ్, ఎస్ఐలు వారి సిబ్బంది తిరుపతి జిల్లా చంద్రగిరి సబ్ డివిజన్, భాకరాపేట సర్కిల్, భాకరాపేట పోలీస్ స్టేషన్ పరిధిలో బుధవారం ఉదయం 6.00 గంటల సమయంలో చిన్నగొట్టిగల్లు మండలం, మదనపల్లి తిరుపతి ఎన్‌హెచ్ 71 జాతీయ రహదారిపై భాకరా పేట ఘాట్ రోడ్డులో అంతర్రాష్ట్ర ముఠాకు తిరుపతి ఎన్‌హెచ్ 71 జాతీయ రహదారిపై బాకరా పేట ఘాట్ రోడ్డులో అంతర్రాష్ట్ర ముఠాకు చెందిన నలు గురు ఎర్రచందనం స్మగ్లర్లను అరెస్టు చేసి సుమారు 41,53,000 రూపాయిలు విలువ గల 1051 కేజీల బరువు ఉన్న 42 ఎర్రచందనం దుంగలను, ఒక ఈచర్ ట్రక్‌ను స్వాధీనం చేసుకోవడం జరిగింది. పట్టుబడిన ముద్దాయిలందరూ తమిళనాడు రాష్ట్ర ప్రాంతానికి చెందిన వారే కావడం గమనార్హం. బుధవారం తిరుపతి జిల్లా ఎస్పి పి. పరమేశ్వర రెడ్డి జిల్లా పోలీస్ కార్యాలయం నందు మీడియో సమావేశం ఏర్పాటు చేసి కేసు వివరాలను వెల్లడిం చారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ జె. రాజ్ కుమార్ (29), ఆర్.భరత్ (35), సి. గోకుల్ మారన్ (30), ఏ.శరవణన్ (39) నిందితులని తెలిపారు. పట్టుబడిన ముద్దాయిలలో ఇద్దరిపై ఇప్పటికే మన రాష్ట్రంలో పాత కేసులు ఉన్నాయి ఎ1 రాజ్ కుమార్ పై 04 ఎర్రచందనం కేసులు, ఎ2 భరత్ పై 2 ఎర్రచందనం కేసులు నమోదు అయినట్లు తెలిసింది. ఇద్దరిపై కూడా పక్క జిల్లాల్లో గానీ, ఇతర రాష్ట్రాల్లో గానీ ఏమైనా కేసులు నమోదై ఉన్నాయని ఆరా తీస్తున్నామ న్నారు. నిందితులను అరెస్టు చేసి కేసు నమోదు చేసారు. ఈ కేసు చేదనలో ఉత్తమ ప్రతిభ కనబరి చిన భాకరాపేట సర్కిల్ అధికారులు, సిబ్బంది అయిన సిఐ ఎం. తులసీరామ్, ఎస్ఐలు ప్రకాష్ కుమార్, వెంకటేశ్వర్లు, సిబ్బంది గురుస్వామి పిసి 2966, చరణ్ కుమార్ పిసి 2942, ప్రసాద్ ఎఆర్‌పిసి 1997, బాలసుబ్రమణ్యం హెచ్‌జి 289, బాల సుబ్రమణ్యం హెచ్‌జి 497 అయిన వారిని జిల్లా ఎస్పి పి.పరమేశ్వరరెడ్డి అభినందించి ప్రశంశాపత్రాలను అందజేసారు.

## నేదురుమల్లి కాంస్య విగ్రహం సీఎంచే ఆవిష్కరణ



వెంకటగిరి, జులై 19, ప్రభాతవార్త: ఉమ్మడి రాష్ట్ర పూర్వపు ముఖ్యమంత్రివర్యులు దివంగత మాజీ ముఖ్యమంత్రి నేదురుమల్లి జనార్ధన్‌రెడ్డి కాంస్య విగ్రహాన్ని ముఖ్యమంత్రి డాక్టర్ వైయస్ రాజశేఖర్‌రెడ్డి ఈ నెల 21వ తేది ఆవిష్కరిం చనున్నారు. నేదురుమల్లి జనార్ధన్‌రెడ్డి తనయుడు వైసీపీ జిల్లా అధ్యక్షులు నేదురుమల్లి రామ్ కుమార్‌రెడ్డి ఈ విగ్రహాన్ని ఏర్పాటు చేస్తున్నారు. 1989వ సంవత్సరంలో నేదురుమల్లి జనార్ధన్‌రెడ్డి వెంకటగిరి నుంచి కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యేగా విజయం సాధించారు. 1989 నుండి 90 వరకు ఆయన వ్యవసాయశాఖా మంత్రిగా పని చేశారు. 1990-92వ సంవత్సరంలో రాష్ట్ర ముఖ్యమంత్రి అయ్యారు. దివంగత జనార్ధన్‌రెడ్డి ఎమ్మెల్సీగా, ఎమ్మెల్యేగా, ఎంపీగా రాజ్యసభ సభ్య లుగా ఆయన ప్రాతినిధ్యం వహించారు. 1978వ సంవత్సరంలో రెవెన్యూ శాఖా మంత్రిగా పని చేశారు. 1983 సంవత్సరంలో వెంకటగిరి నుండి పోటీ చేసి స్వల్ప తేడా ఓట్లతో జనార్ధన్‌రెడ్డి ఓటమి చవిచూశారు. కేంద్ర, రాష్ట్ర రాజకీయాల్లో ఆయన చక్రం తిప్పారు. ఎంతోమంది రాజకీయ నాయకులుగా తయారు చేశారు. వెంకటగిరి నియోజకవర్గంను నేదురుమల్లి ఎంతగానో అభివృద్ధి చేశారు. నియోజకవర్గంలో చేసిన అభివృద్ధి పనులు నేటికీ నేదురుమల్లి గుర్తొచ్చే విధంగా కనిపిస్తున్నాయి. జనార్ధన్‌రెడ్డి ప్రజల హృదయాల్లో చిరంజీవిగా ఉన్నారు. జనార్ధన్‌రెడ్డి విగ్రహాన్ని ఆయన తనయుడు రామ్‌కుమార్‌రెడ్డి ఏర్పాటు చేయిస్తుండడంతో నియోజకవర్గ ప్రజలు గుర్తుగా ఉంటుందన్నారు. మాజీ సీఎం నేదురుమల్లి విగ్రహం ఏర్పాటుకు ముమ్మరంగా ఏర్పాట్లు జరుగుతున్నాయి.

### సిఎం సభకు జన సమీకరణ

కోట, జూలై 19 ప్రభాతవార్త : ఈనెల 21న వెంకటగిరిలో నేతన్న నేస్తం కార్యక్రమానికి వస్తున్న ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సభను విజయవంతం చేసేందుకు గూడూరు డివిజన్ నుంచి వేలాది మందిని తరలించేందుకు పార్టీ నాయకులు విశ్వ ప్రయత్నాలు చేస్తున్నారు. ఇప్పటికే కోట మండలం విద్యానగర్‌లోని నేదురుమల్లి సుబ్బరామిరెడ్డి కళాభవన్‌లో వెంకటగిరి నియోజకవర్గ వైసీపీ సమన్వయకర్త నేదురుమల్లి రామ్‌కుమార్‌రెడ్డి నియోజకవర్గ స్థాయి కార్యకర్తల సమావేశం ఏర్పాటు చేశారు. ఆ మేరకు కార్యకర్తలకు దిశదశ నిర్దేశం చేశారు. వాకాడు నుంచి వెంకటగిరికి ఉన్న రాజకీయ అనుబంధాన్ని రామ్‌కుమార్‌రెడ్డి ఆ సభలో గుర్తు చేశారు. వాకాడు నుంచి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా పనిచేయడానికి వెంకటగిరి నియోజకవర్గం నుంచి తన తండ్రి జనార్ధన్‌రెడ్డి గెలుపొందిన విషయాన్ని నాయకులు గుర్తు చేస్తున్నారు. ఆ మేరకు కోట, వాకాడు, చిట్టమూరు, చిల్లమూరు మండలాల్లోని నాయకులు వేలాదిగా తరలి వెళ్లేందుకు సన్నాహాలు చేస్తున్నారు. అందులో భాగంగా బుధవారం విద్యానగర్‌లోని కళాభవన్‌లో వైసీపీ సెంట్రల్ ఎగ్జిక్యూటివ్ కమిటీ సభ్యులు కొడవలూరు ధనంజయరెడ్డి ఆధ్వర్యంలో నాయకులు, కార్యకర్తలు మరోసారి సమావేశమై జన సమీకరణ గురించి చర్చించారు. సీఎం సభ విజయవంతం చేయడానికి నేదురుమల్లి రామ్‌కుమార్‌రెడ్డి ఎంతో ప్రతిష్టాత్మకంగా తీసుకున్నారు.

### సీఎం సభ ఏర్పాట్లు పనులను ... త్వరితగతిన పూర్తి చేయండి

- కలెక్టర్ వెంకటరమణారెడ్డి



వెంకటగిరి, జులై 19, ప్రభాతవార్త: ఈ నెల 21వ తేది సీఎం జగన్మోహన్‌రెడ్డి వెంకటగిరికి వస్తున్న సందర్భంగా ఆయన పర్యటనను విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ వెంకటరమణారెడ్డి అధికారులకు సూచించారు. సీఎం జగన్మోహన్‌రెడ్డి వెంకట గిరికి వస్తున్న సందర్భంగా ఎస్పీ పరమేశ్వ ర్‌రెడ్డి, జిల్లా వైసీపీ అధ్యక్షులు నేదురుమల్లి రామ్‌కుమార్‌రెడ్డితో కలిసి కలెక్టర్ ఏర్పాట్లను పరిశీలించారు. వైఎస్ఆర్ నేతన్న నేస్తం నగదును చేనేత కార్మికుల ఖాతాల్లో జమ చేసేందుకు ఆయన వెంకటగిరి వస్తున్నట్లు తెలిపారు. విశ్వోదయ కళాశాల వద్ద హెలికాప్టర్ దిగే ప్రదేశాన్ని వల్లివేడు కూడలి వద్ద బహిరంగ సభ నిర్వహించేందుకు ఏర్పాట్లను పరిశీలించారు. ఆయన వెంట జేసీ బాలాజీ, ఎమ్మెల్సీ రఘురాం, ఆర్డీవో కిరణ్‌కుమార్, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్‌పర్సన్ దొంతు శారద, చైర్‌పర్సన్ నక్కా భానుప్రియ, పద్మశాలి కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ నక్క వెంకటేశ్వరరావు, తహసీల్దారు పద్మావతి, ఎంపీడీవో విజయలక్ష్మీ, పంచాయితీరాజ్ లక్ష్మీనారాయణ తదితర శాఖల అధికారులు పాల్గొన్నారు..

## శివయ్య సేవలో బ్రిటిష్ డెప్యూటీ కమిషనర్



శ్రీకాళహస్తి,జూలై 19 ప్రభాతవార్త : శ్రీకాళహస్తీశ్వరుని సేవలో బుధవారం బ్రిటిష్ డెప్యూటీ హై కమిషనర్ గురెత్ విన్‌ఓవెన్ బృందం పాల్గొన్నారు. రెండు రోజుల నుంచి వారిని వివిధ అభివృద్ధి కార్యక్రమాలను స్థానిక శాసనసభ్యుడు బియ్యపు మధుసూధనరెడ్డి వివరిస్తూ ప్రభుత్వ కార్యక్రమాలను వివరిస్తున్నారు. మంగళవారం శ్రీసిటిని సందర్శించిన హై కమిషనర్ బుధవారం స్థానిక శాసనసభ్యుడు బియ్యపు మధుసూధనరెడ్డితో భేటి అయ్యారు. వారికి శ్రీకాళహస్తి నియోజకవర్గంలో అమలు జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాలను వివరించారు. తరువాత వారిని శ్రీకాళహస్తీశ్వరుని దర్శనార్ధం ఆహ్వానించారు. దక్షిణ గోపురం వద్ద వారికి మధుసూధనరెడ్డి ఆయన తనయుడు బియ్యపు ఆకర్షరెడ్డి స్వాగతం పలికారు. దర్శనార్థం గురుదక్షిణామూర్తి ఆలయం వద్ద వారికి వేదపండితులచే ప్రత్యేకాశీర్వచనాలు అందించారు. వారికి ప్రపంచ ప్రసిద్ధి చెందిన కలంకారి కళాఖండంతో సత్కరించారు. ఈకార్యక్రమాల్లో హెడ్ఆ ఫ్ ట్రేడ్ అండ్ ఇన్వెస్టిమెంట్ వరుణ్‌మాలి, పోలిటికల్ ఎకనామి సలహాదారు నళినిరఘురామ్‌న్, ఓడూరు గిరిధర్‌రెడ్డి, బోర్డు సభ్యులు మున్నారాయల్, జయశ్యాం, నందా, మునిరెడ్డి, చంద్రలు హాజరయ్యారు.

## గణనాధుని సన్నిధిలో సుప్రీంకోర్టు మాజీ న్యాయమూర్తి



కాణిపాకం, జూలై 19 ప్రభాతవార్త: సుప్రీంకోర్టు మాజీ న్యాయమూర్తి ఆర్‌వి.రవీంద్రన్ బుధవారం కుటుంబసమేతంగా కాణిపాకం శ్రీవరసిద్ధి వినాయకస్వామివారిని దర్శించుకున్నారు. ఆలయ దర్శనార్థం వచ్చిన ఆయనకు ఆలయ ఏఈఓ ఎస్వీ.కృష్ణారెడ్డి, అర్చకులు ఆలయ మర్యాదలతో రాజగోపురం వద్ద ఘనంగా స్వాగతం పలికి దర్శన ఏర్పాట్లు చేశారు. అనంతరం వారు స్వామివారి సేవలో పాల్గొన్నారు. వారికి వేదమంపడపంలో వేదపండితులు ఆశీర్వచనం చేసి స్వామివారి శేషవస్త్రాలను, ప్రసాదాలను అందజేశారు. అనంతరం శ్రీవీరాంజనేయస్వామి ఆలయం, నవగ్రహ ఆలయంలలో కూడా పూజలు నిర్వహించారు. వారి వెంట టెంపుల్ ఇన్స్‌పెక్టర్ బాబు, ప్రోటోకాల్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## పారిశుధ్య కార్మికుల పీఎఫ్ డబ్బు హంఫట్

### జీతాల కోసం రోడ్డెక్కిన పంచాయతీ పారిశుధ్య కార్మికులు




రేణిగుంట, జూలై 19 ప్రభాతవార్త: రేణిగుంట పంచాయతీ కార్యాలయంలో విధులు నిర్వహిస్తున్న పారిశుధ్య, వాటర్ వర్క్స్ కార్మికులు పీఎఫ్ డబ్బులు పంచాయతీ అధికారులు గుటకాయ స్వాహా చేశారంటూ కార్యాలయం ముందు ఏఐటీయూసీ ఆధ్వర్యంలో బుధవారం నిరసన వ్యక్తం చేశారు. దీంతో రేణిగుంట పట్టణంలో చెత్త కుప్పలు కుప్పలుగా పేరుకుపోయింది. పంచాయతీ కార్మికులు నిరసన విరమించకపోతే ప్రజలు తాగునీటి కోసం, వ్యర్థాలు తొలగించకపోతే, అంటు రోగాలతో అల్లాడాల్సి వస్తుంది. నిరసన సందర్భంగా కార్మికులు మాట్లాడుతూ 18 నెలలుగా పీఎఫ్, 8 నెలలు ఈఎస్ఐ డబ్బులు సుమారు 20 లక్షల రూపాయలు కార్మికుల ఖాతాలో జమ చేయలేదంటూ ఆవేదన వ్యక్తం చేశారు. మూడు నెలలుగా జీతాలు చెల్లించ లేదన్నారు. అధికారులు పాలకవర్గంపై, పాలకవర్గం అధికారులపై కుంటి సాకులు చెప్పుకుంటున్నారన్నారు. జీతాలు లేకపోవడంతోకార్మికులు పూట గడుపుకోవడం కోసం బజారులో యాచించాల్సిన పరిస్థితులు నెలకొన్నాయన్నారు. ఈఎస్ఐకు డబ్బులు చెల్లించకపోవడంతో ఓ కార్మికురాలు అనారోగ్యానికి వైద్యం చేయించుకోవడానికి అడుకోవాల్సి వచ్చిందన్నారు. పంచాయతీని పరిశుభ్రంగా ఉంచే పారిశుధ్య కార్మికుల పీఎఫ్, ఈఎస్ఐ డబ్బులు దారి మళ్లించడంపై పంచాయతీలోని ప్రజలు అధికారులను, పాలకవర్గాన్ని అసహించుకుంటున్నారు. ఇప్పటికైనా జిల్లా పంచాయతీ ఉన్నతాధికారులు, ఎమ్మెల్యే మధుసూదన్‌రెడ్డి కలగచేసుకుని తమకు న్యాయం చేయాలని కార్మికులు కోరుతున్నారు. నిరసన తెలియజేసిన వారిలో ఏఐటీయూసీ జిల్లా నాయకులు రాధాకృష్ణ, మండల కార్యదర్శి మోహన్‌రెడ్డి, మురళి, కార్మిక నాయకులు వాటర్ వర్క్స్ సూపర్‌వైజర్ సుబ్బరాజు, రమణ, చలపతి, సందీప్, కోటి, డ్రైవర్ చిన్న, మహిళా నాయకురాలు చంద్రకళ, గంగాదేవి, రావులమ్మ, వెంకటమ్మ, పారిశుధ్య కార్మికులు పాల్గొన్నారు.



డయాలసిస్ రోగులకు ఉచితంగా మందులు పంపిణీ చేస్తున్న స్విమ్స్ డైరెక్టర్ సదా భార్గవి.

ప్రభాతవార్త, తిరుపతిటౌన్.

## వేలిముద్రలు పడవు... సరుకులు రావు



కోట, జూలై 19 ప్రభాతవార్త : ఇంటి వద్దకే నిత్యావసర సరుకుల పేరుతో వైసీపీ ప్రభుత్వం ఆర్భాటం చేస్తున్నా క్షేత్రస్థాయిలో కార్డుదారులకు అవస్థలు తప్పడం లేదు. బియ్యం పొందాలంటే రెండుసార్లు వేలిముద్ర వేయాల్సి వస్తుంది. ఎంత ప్రయత్నించినా వేలిముద్రలు పడకపోవడంతో మొబైల్ వాహనాల వద్ద గంటల తరబడి నిరీక్షిం చాల్సి వస్తుందని పలువురు మహిళలు ఆవేదన వ్యక్తం చేశారు. కేవలం బియ్యం, పంచదార తప్ప గతంలో మాదిరిగా కందిపప్పు, గోధుమలు, నూనె ఇవ్వకపోవడంతో కార్డుదారులు పెదవి విరుస్తున్నారు.

## తూనికలు కొలతలశాఖ అధికారుల ఆకస్మిక తనిఖీలు



గూడూరు, జూలై 19 ప్రభాతవార్త : గూడూరు పట్టణంలో తూనికలు కొలతలు శాఖ అధికారులు స్పెషల్ డ్రైవ్‌లో భాగంగా బుధవారం ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. ఉమ్మడి నెల్లూరు జిల్లా డిప్యూటీ కంట్రోలర్ జివి సుబ్బారెడ్డి ఆదేశాల మేరకు తనిఖీలు నిర్వహించారు. పలు దుకాణాలపై కేసులు నమోదు చేసి జరిమానా విధించారు. గూడూరు పట్టణంలోని టవర్ క్లాక్ సెంటర్, మాళవ్యనగర్, ద్రౌపది కాంప్లెక్స్, నారాయణమ్మ వీధి తదితర ప్రాంతాల్లో తూనికలు కొలతలు శాఖ గూడూరు డివిజన్ ఇన్‌స్పెక్టర్ పి.భరత్‌కుమార్ స్పెషల్ డ్రైవ్ నిర్వహించారు. ఈ తనిఖీలలో భాగంగా ఆయా ప్రాంతాల్లోని కిరాణా షాపులు వంటి దుకాణాల్లో బియ్యం, కందిపప్పు, వంటనూనె ప్యాకెట్ల తూకాల్లో వ్యత్యాసం ఉన్నట్లు గుర్తించారు. ఆయా దుకాణాలపై కేసు నమోదు చేసి అపరాధ రుసుము విధించారు. ఇదే క్రమంలో నాయుడుపేట పట్టణంలో కూడా పలు దుకాణాల్లో తనిఖీలు చేసి రెండు కేసులు నమోదు చేసినట్లు భరత్‌కుమార్ తెలిపారు. బుధవారం చేపట్టిన స్పెషల్ డ్రైవ్‌లో మొత్తం ఏడు కేసులు నమోదు చేసినట్లు ఆయన వివరించారు. దుకాణదారులు ఎవరైనా అక్రమాలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని ఈ సందర్భంగా తూనికలు కొలతలు శాఖ ఇన్‌స్పెక్టర్ పి.భరత్‌కుమార్ హెచ్చరించారు.

## కాణిపాకంలో శాస్త్రసోక్తంగా తిరుమంజనం సేవ



కాణిపాకం, జూలై 19 ప్రభాతవార్త: కాణిపాకం శ్రీవరసిద్ధి వినాయకస్వామివారి దేవస్థానం అనుబంధ ఆలయమైన శ్రీవరదరాజ స్వామి ఆలయంలో బుధవారం తిరుమంజనసేవ కార్యక్రమంను శాస్త్రోక్తంగా నిర్వహించారు. ఆలయ ఏఈఓ ఎస్వీ.కృష్ణారెడ్డి అధ్వర్యంలో శ్రీవరదరాజ స్వామి ఆలయంలలో తిరుమంజనం (ఆలయశుద్ధి) కార్యక్రమంను నిర్వహించారు. ప్రతి బుధవారం మధ్యాహ్నం 2 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు ప్రధాన ఆలయంతో పాటు పరివార ఆలయాల్లో తిరుమంజనం కార్యక్రమంను నిర్వహిస్తున్న విషయం విధితమే. ఈమేరకు వరదరాజ స్వామి ఆలయంలో స్వామివారి మూల విరాట్‌కు ప్రత్యేకపూజలు నిర్వహించిన అనంతరం శ్రీవరదరాజ స్వామి ఆలయంలలో శుద్ధి చేసే కార్యక్రమంను శాస్త్రోక్తంగా నిర్వహించారు. ఈకార్యక్రమంలో టెంపుల్ ఇన్స్‌పెక్టర్ బాబు, ఆలయ అర్చకులు, శానిటేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

## అమ్మవారి సేవలో బిజేపి జాతీయ అధ్యక్షులు లక్ష్మణ్



తిరుచానూరు, జులై 19 ప్రభాతవార్త : తిరుచానూరు శ్రీ పద్మావతి అమ్మ వారిని బుధవారం భారతీయ జనతా పార్టీ ఓబిసి మోర్చా జాతీయ అధ్యక్షులు ఎంపి లక్ష్మణ్ దర్శించు కున్నారు. వీరికి ఆలయం వద్ద ఆలయ అధికారులు, అర్చకులు, బిజేపి జిల్లా సాంస్కృతిక విభాగం కన్వీనర్ గుండాల గోపినాథ్ ఘనంగా స్వాగతం పలికి ప్రత్యేక దర్శనం కల్పించారు. ప్రత్యేక కుంకుమార్చన సేవలో అమ్మవారిని దర్శించుకున్నారు. దర్శనానంతరం వేద ఆశీర్వాదం తీర్థ ప్రసాదాలు అందజేసారు. ఈ కార్యక్రమంలో బిజేపి నాయకులు సుబ్రమణ్యం యాదవ్, డాక్టర్ బిజేపి యువమోర్చా నాయకులు దీపక్ యాదవ్, హరికృష్ణ, యాదవ్, బిజేపి తూర్పు మండల ఉపాధ్యక్షుడు తొండమనాటి సుబ్రమణ్యం రెడ్డి, వరప్రసాద్ భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

## త్వరలో తిరుమలలో నూతన పార్వేటమండపం జీర్ణోద్ధరణ పనులకు ముహూర్తం



తిరుమల,జులై 19ప్రభాతవార్తప్రతినిధి: తిరుమలలో ఏడుకొండల వేంకటేశ్వరస్వామికి పలురకాల కైంకర్యలు నిర్వహించే పార్వేట మండపం జీర్ణోద్ధరణ పనులు మొదలయ్యాయి. ఇందుకు అక్కడ ఉన్న పాత మండపాన్ని టిటిడి ఇంజనీరింగ్ విభాగం తొలగించింది. ఆ స్థానంలో నూతన మండపాన్ని అత్యాధునికంగా నిర్మించనున్నారు.

## సిసి రోడ్డును ప్రారంభించిన తిరుపతి ఎమ్మెల్యే భూమన

### నగరంలో రోడ్లను ఆధునికరిస్తున్నాం : మేయర్ డాక్టర్ శిరీష, కమిషనర్ హరిత



తిరుపతి కార్పొరేషన్, జులై 19 ప్రభాతవార్త : తిరుపతి నగర పాలక సంస్థ పరిధిలోని అంతర్గత మార్గాలన్నింటిని ఆధునికరించి నూతన సిసి, బిటి రోడ్లుగా ప్రారంభిస్తున్నా మని తిరుపతి నగర పాలక సంస్థ మేయర్ డాక్టర్ శిరీష, కమిషనర్ హరిత తెలిపారు. తిరుపతి నగరంలోని తాతానగర్‌లో సిసి రోడ్డును, కాలువలను బుధవారం తిరుపతి ఎమ్మెల్యే భూమన కరుణాకర్ రెడ్డి ముఖ్య అతిధిగా తిరుపతి నగర పాలక సంస్థ మేయర్ డాక్టర్ శిరీష, కమిషనర్ హరిత, డిప్యూటీ మేయర్ ముద్రనారాయణ, కార్పొరేటర్ దొడ్డారెడ్డి ప్రవళ్ళిక రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా తిరుపతి నగరపాలక సంస్థ మేయర్ డాక్టర్ శిరీష, కమిషనర్ హరిత మాట్లాడుతూ తాతా నగర్‌లో గంగమ్మ గుడి కూడలి నుండి ప్రశాంత్ స్కూల్ వరకు సిసి రోడ్డును, పెద్ద కాలువను 67.20 లక్షల వ్యయంతో నిర్మించి, నేడు ప్రారంభించడం జరిగిందన్నారు. తిరుపతి పట్టణంలో పాడైపోయిన రహదారులను, ప్రాధాన్యతా క్రమంలో ఆధునిక రించడం, అదే విధంగా అవసరమైన చోట్ల నూతన రహదారులు నిర్మించేందుకు తగు చర్యలు తీసుకున్నామని, త్వరలో మరికొన్ని రహదారులను ప్రారంభించడం జరుగుతుందని మేయర్ డాక్టర్ శిరీష, కమిషనర్ హరిత తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్ఈ మోహన్, ఎంఈ చంద్రశేఖర్, డిఈ దేవిక, నాయకులు దొడ్డారెడ్డి సిద్ధారెడ్డి, దొడ్డారెడ్డి శంకర్ రెడ్డి, దొడ్డారెడ్డి మునిశేఖర్ రెడ్డి, జల్లి తులసీ యాదవ్, ఇతమాకుల సురేష్ యాదవ్, చింతా రమేష్ యాదవ్, రిటైర్డ్ ఏఎస్‌పి దేవదానం, రిటైర్డ్ డిఎస్‌పి నంజుండప్ప, వెంకటేష్ రాయల్ తదితరులు పాల్గొన్నారు.

## అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమమే లక్ష్యంగా ఇంటింటికి ప్రభుత్వం : కలెక్టర్

తిరుపతి కలెక్టరేట్, జులై 19 ప్రభాతవార్త : పింఛన్, కుల ధ్రువీకరణ పత్రం, బర్త్ సర్టిఫికెట్, ఏ ఇతర అవసరానికి అయినా ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ రోజులు, నెలల తరబడి కాళ్ళు అరిగేలా తిరగవల్సి వచ్చేది. చెయ్యి తడిపితే గాని పని అయ్యే పరిస్థితులు లేవు ఇప్పుడు కార్యాలయాల చుట్టూ తిరగాల్సిన అవసరం లేదు. దరఖాస్తు చేసుకున్న చేసుకోవాల్సిన అవసరం లేకుండానే ప్రతి ఒక్క గడపకి వలంటీర్ వచ్చి సమస్య తెలుసుకుని, వారే స్వయంగా దరఖాస్తు పూర్తి చేసి, సచివాలయాల్లో అందజేసి, అర్హులైన లబ్ధిదారులకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు చేరుస్తున్నారని జిల్లా కలెక్టర్ వెంకటరమణా రెడ్డి తెలిపారు. అంతేకాకుండా 11 రకాల సేవలకు ఎలాంటి సర్వే ఛార్జింగ్ లేకుండా ఉచితంగా అవసరమైన సర్టిఫికెట్లు అందజేస్తున్నారు. కులధ్రువీకరణ పత్రం అందుకున్న విద్యార్థి రేషన్ కార్డు తీసుకున్న ఇంటి పెద్ద ఇల్లు మంజూరు పత్రాన్ని పొందిన మహిళ పంట నష్ట పరిహారానికి అర్హత సాధించిన రైతు వాహన మిత్ర పథకంలో లబ్ధిదారునిగా చేరిన డ్రైవరు ఇలా ఒకరేమిటి అన్ని వర్గాల ప్రజలు ప్రభుత్వ సేవలు ఉచితంగా అందడంతో హర్షం వ్యక్తం చేశారు. ఎక్కడికీ వెళ్లకుండా.. ఎవరి సిఫార్సులు లేకుండా పైసా ఖర్చు లేకుండా అవసరమైన పత్రాలు అందించేందుకు అర్హత ఉండి ప్రభుత్వ పథకాలకు దూరంగా ఉండేవారిని లబ్ధిదారులకు అన్ని అందేలా రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకుంది. జిల్లాలో 691 సచివాలయాల పరిధిలో 474 సచివాలయాలు సర్వే పూర్తి చేసి 288621 సర్వీసులు అందించడం జరిగింది. తిరుపతి జిల్లాలో ప్రభుత్వ అధికారులు, ప్రజాప్రతినిధులు, జగనన్న సురక్ష కార్యక్రమానికి సంబంధించి సదస్సులు నిర్వహిస్తూ స్వయంగా ప్రజల సమస్యలను అడిగి తెలుసుకుని, పరిష్కరించే దిశగా సురక్ష కొనసాగుతున్నదన్నారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశ పెట్టిన జగనన్న సురక్ష కార్యక్రమం ద్వారా పౌర సేవల కోసం సచివాలయ సిబ్బంది, వాలంటర్ల ద్వారా సర్వే వేగవంతం చేసి లబ్ధిదారులను గుర్తించి 11 రకాల సర్టిఫికేట్లను వారి గడప వద్దకే అందించేలా వినూత్న కార్యక్రమాన్ని జిల్లాలో అమలు చేస్తున్నామన్నారు. గతంలో లబ్ధిదారులు ఎవరైనా ప్రభుత్వ పథకాలకు సంబంధించి పొందని వాళ్ళను గుర్తించి జగనన్న సురక్ష కార్యక్రమం ద్వారా అందేలా చూస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా ప్రతి నియోజకవర్గంలో మండలాల వారీగా ప్రత్యేక క్యాంపులు నిర్వహించి వారి సమస్యలను తెలుసుకుని వెంటనే పరిష్కరించేలా చర్యలు తీసుకోవడం జరుగుతుందని ప్రతి రోజు నియోజకవర్గ మండల స్పెషల్ ఆఫీసర్లు ఈ కార్యక్రమాన్ని పర్యవేక్షిస్తున్నారు.